www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

ఆదిలాబాద్
20
బుధవారం 30 ఆగస్టు 2017

మానవ వనరుల అభివృద్ధితో..
బంగారు తెలంగాణ

- విద్యారంగానికి పెద్దపీట
- మౌలిక సదుపాయాలకు హితోధికంగా నిధులు
- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి వెల్లడి



8

ఆంధ్రజ్యోతి ప్రత్యేకం



పాచ్చెర నుంచి ఘన్‌పూర్ వరకు నత్తనడకన సాగుతున్న రోడ్డు నిర్మాణ పనులు

ఇష్టారాజ్యం!



నాసిరకం కంకరతో పనులను చేపడుతున్న దృశ్యం



- గడువు ముగిసినా కొనసాగుతున్న పాచ్చెర, ఘన్‌పూర్ రోడ్డు విస్తరణ పనులు
- కాంట్రాక్టర్ కంపెనీకి అధికార పార్టీ నేత అండదండలు
- అనుమతులు లేకున్నా.. మొరం అక్రమ తవ్వకాలు
- కాసులతో రెవెన్యూ, మైనింగ్ అధికారుల కళ్లకు గంతలు
- పట్టించుకోని ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు

9

ఇంటర్ స్టేట్ కనెక్టివిటీ రోడ్డు విస్తరణ (ఐఎస్‌ఈ) పనులు ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయి. జిల్లాలో బోథ్ మండలం పాచ్చెర ఎక్స్‌రోడ్ నుంచి మహారాష్ట్ర సరిహద్దులోని ఘన్‌పూర్ వరకు జరుగుతున్న రహదారి విస్తరణ పనులు గడువు ముగిసినా సా..గుతూనే ఉన్నాయి. మహారాష్ట్ర నుంచి జిల్లాకు నిత్యం రాకపోకలు కొనసాగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. అయినా ఆర్ అండ్‌బీ అధికారులకు పట్టింపే లేకుండాపోతోంది. సదరు కాంట్రాక్టర్ కంపెనీకి జిల్లాకు చెందిన పార్లమెంట్ స్థాయి అధికార పార్టీ నేత అండదండలు పుష్కలంగా ఉండడంతో అధికారులు అడిగేందుకు జంకుతున్నట్లు సమాచారం.

ఎమ్మెల్యే.. గొర్రె సచ్చింది!

- ఎమ్మెల్యే పంపిణీ చేసిన కొద్ది సేపటికే గొర్రె మృత్యువాత
- ఇప్పటి వరకు ఏడు గొర్రెల మృతి
- ఆందోళనలో లబ్ధిదారులు
- ఆదుకోవాలని వేడుకోలు
- నిమోనియా వ్యాధితో మృతి : పశువైద్యాధికారి ఫర్వేజ్ అహ్మద్

3



మధ్యాహ్నం గొర్రెల పంపిణీ..



అరగంటకే మృతి చెందిన గొర్రె

తెల్ల బంగారానికి తెగుళ్లు

- వందల ఎకరాల్లో దెబ్బతింటున్న పత్తిపంట
- పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారులు
- ఆందోళనలో రైతన్నలు

6



తెగులు సోకి వాడిపోయిన పత్తిపైరు

మేడిపండులా ప్రభుత్వాల పాలన

- దశాబ్దాలుగా ఉద్యమాలు చేపడుతున్నా.. ప్రభుత్వ స్పందన కరువు
- వర్గీకరణ జరిగితేనే దళితులందరికీ న్యాయం
- మహనీయుల స్ఫూర్తితో ఉద్యమాలు
- అన్నాబాహుసాఠే జయంతి వేడుకల్లో మందకృష్ణ మాదిగ

8



ఉట్నూర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మందకృష్ణ

ఇంటర్వ్యూ
I.N.T.E.R.V.I.E.W

హరితహారంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుతాం

- ప్రభాకర్, మంచిర్యాల జిల్లా అటవీ శాఖ అధికారి



మందమర్రి : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన హరితహారంలో జిల్లాను ప్రథమస్థానంలో నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంచిర్యాల జిల్లా అటవీశాఖ అధికారి ప్రభాకర్ స్పష్టం చేశారు. మొక్కల పెంపకంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తున్నామన్న ఆయన, రహదారుల మొదలుకొని కళాశాలలు, పాఠశాలల్లో, ఖాళీ స్థలాల్లో మొక్కలను నాటిస్తున్నామని వివరించారు. ఈమేరకు 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో మూడోవిడత హరితహారం కింద ఇప్పటివరకు ఎన్ని మొక్కలు నాటారు?

అధికారి : ఇప్పటికి 76 లక్షలకుపైగా మొక్కలు నాటాం దీనిలో బర్డ్‌ప్లాంటేషన్ కింద 15 లక్షలు, కమ్యూనిటీ భూముల్లో 10 లక్షలు, రహదారుల వెంట 2 లక్షలు, అడవిలో 25 లక్షలు, సింగరేణి ప్రాంతంలో 25 లక్షల మొక్కలను నాటాం. వాటి సంరక్షణకు సంబంధించి మా సిబ్బంది ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఈ ఏడాది వర్షాలు ఆశాజనకంగా ఉన్నందున నాటిన ప్రతి మొక్కా బతికే అవకాశాలున్నాయి.

ఆంధ్రజ్యోతి : మూడేళ్లలో ఎన్ని మొక్కలు నాటారు?

అధికారి : ఈ మూడేళ్లలో కోటీ 28 లక్షల 50వేల మొక్కలను నాటాం. పాఠశాలల్లో విద్యార్థులు మొక ్కలు నాటడంతో పాటు హరితటీంలను ఏర్పాటు చేసి వాటిని సంరక్షిస్తుండడం విశేషం. హరితహారం వల్ల ప్రతి ఒక్కరికీ మొక్కల పెంపకంపై ఆసక్తి పెరిగింది. భావితరాల బాగుండాలంటే చెట్లు ఉండాలనే అభిప్రాయానికి వస్తున్నారు. చెట్ల నరికివేత కూడా తగ్గుతున్నది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అడవుల సంరక్షణకు అనేక చర్యలు తీసుకుంటున్నది. అడవుల్లో కూడా మొక్కలు నాటి పెంచుతున్నాం. హరితహారం కార్యక్రమంలో అటవీ సిబ్బంది, ప్రజలు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

ఆంధ్రజ్యోతి : గాంధారి వనం అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధికారి : జిల్లాకే తలమానికమైన గాంధారివనం అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తున్నాం. ఈ వనంలో వివిధ అటవీ జాతులు, ఔషధ మొక్కలు పెంచుతున్నాం. నక్షత్ర వనాలు, పూల తోటలు సాగుచేస్తున్నాం. వనాన్ని సందర్శించే పర్యాటకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. ఆహ్లాదకరంగా గడిపేందుకు బోటింగ్ సౌకర్యం కూడా కల్పించాం. వాకింగ్ ట్రాక్‌తో పాటు జింకల పార్కు ఏర్పాటు చేశాం. వనభోజనాలకు సంబంధించి కూడా పార్కులో ప్రత్యేక వసతులు కల్పించాం. దీని వల్ల రోజురోజుకూ వనానికి సందర్శకుల తాకిడి పెరుగుతున్నది.

ఆంధ్రజ్యోతి : చెట్లను నరికితే ఎలాంటి శిక్షలు ఉంటాయి?

అధికారి : మొక్కలు మానవాళి మనుగడకు ఆధారం. వృక్ష సంపద బాగుంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. పర్యావరణ పరిరక్షణ కూడా సాధ్యమవుతుంది. టేకు చెట్లు నరికితే జైలు శిక్ష ఉంటుంది. అదే విధంగా వివిధ రకాల చె ట్లు నరికితే వివిధ సెక్షన్ల కింద అపరాధ రుసుము విధిస్తున్నాం. అటవీ చట్టాలనుదృష్టిలో పెట్టుకొని ఎవరూ కూడా చెట్లను నరకవద్దు.

ఎన్ఎంఆర్ కార్మికుల జాబితాపై..

తొలగని ప్రతిష్టంభన !

● అనర్హులకు చోటు కల్పించారనే ఆరోపణలు
● నేడు మున్సిపల్ పాలకవర్గం ఆమోదం కోసం ప్రతిపాదనలు
● కలెక్టర్‌కు ఫిర్యాదుతో రసవత్తరంగా మారిన రాజకీయం

కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో గత కొన్నేళ్లుగా పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న నాన్ మాస్టర్ రోల్(ఎన్ఎంఆర్) కార్మికుల జాబితాపై ప్రతిష్టంభన ఇంకా తొలగడం లేదు. రెండేళ్ల క్రితం అన్ని మున్సిపాలిటీల్లో పని చేస్తున్న ఎన్ఎంఆర్ కార్మికుల జాబితాను పంపించాలని ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఈమేరకు కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఎన్ఎంఆర్ కార్మికులతో కూడిన జాబితాను పంపించారు. ఈ జాబితాలో అనర్హులకు స్థానం కల్పించి, అర్హులకు మొండి చేయి చూపారని ఆరోపిస్తూ మున్సిపల్ వైస్‌చైర్మన్ సద్దాం హుస్సేన్, కౌన్సిలర్లు జానీమియా, వసీమున్నీసాతో పాటు తదితరులు గత పాలక వర్గ సమావేశంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. తాజాగా సోమవారం కూడా ఎన్ఎంఆర్ జాబితాపై సమగ్ర విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలని కలెక్టర్ చంపాలాల్‌కు విజ్ఞప్తి చేశారు. దీంతో ఏ నిబంధనల ప్రకారం జాబితా రూపొందించారు? అర్హులకు న్యాయం జరిగిందా? అనే అంశాలపై నిగ్గు తేల్చాల్సి ఉంది. మంగళవారం మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో కూడా పాలక వర్గ సభ్యులు ఆమోదం పొందేందుకు కూడా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో ఇప్పుడు కాగజ్‌నగర్‌లో ఈ సమస్య హాట్‌టాపిక్‌గా మారింది.

● అంతా వివాదాస్పదం..

కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో ఎన్ఎంఆర్ జాబితా రూపకల్పన ఆది నుంచీ వివాదాస్పదమవుతున్నది. వాస్తవంగా 19 మంది ఎన్ఎంఆర్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో నిబంధనల ప్రకారం అర్హతలున్నవారిని కాకుండా అనర్హులకు చోటు కల్పించారని గతేడాది జనవరిలో జరిగిన సర్వసభ్య సమావేశంలో దుమారం చెలరేగింది. ఈ జాబితాకు సంబంధించి మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త



ఎన్ఎంఆర్ జాబితాపై విచారణ జరుపాలని వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు (ఫైల్)

సీపీ రాజ్‌కుమార్‌పై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మున్సిపల్ సర్వసభ్య సమావేశాన్ని చైర్‌పర్సన్ నడుపరాదని సభ్యులు ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. దీంతో మున్సిపల్ అధ్యక్షురాలు అర్ధంతరంగా సమావేశం నుంచి వెళ్లిపోయారు.ఆ తర్వాత మళ్లీ ఈ సమస్య తెరమీదకు రాలేదు. తాజాగా రాష్ట్రంలో అన్ని మున్సిపాల్టీల నుంచి పాలకవర్గం ఆమోదం అనంతరం జాబితాలు ప్రభుత్వానికి చేరాయి. కానీ కాగజ్‌నగర్ నుంచి మాత్రం వెళ్లలేదు. దీంతో మంగళవారం జరిగే సర్వసభ్య సమావేశంలో ఎలాగైనా జాబితాను ఆమోదించేలా చూడాలని అధికారులు భావిస్తున్నారు.

● ఏదీ పారదర్శకత...

ఎన్ఎంఆర్ కార్మికుల జాబితాపై అనుసరిస్తున్న వైఖరి అనుమానాలకు తావిస్తున్నది. సీనియార్టీ ప్రతిపాదకన కేవలం ఎనిమిది మందిని మాత్రమే ప్రభుత్వం పర్మినెంట్ చేస్తుంది. ఈమేరకు కాగజ్‌నగర్ మున్సిపాలిటీ కూడా సీనియార్టీ ప్రకారం ఎనిమిదిమందితోనే జాబితా రూపొందించింది. ఇప్పటికే ముగ్గురు ఎన్ఎంఆర్ కార్మికులు చనిపోగా, ముగ్గురు విరమణ పొందారు. వీరు పోగా తాజా జాబితాలో అనర్హులకు పెద్దపీట వేశారనే ఆరోపణలున్నాయి.

జాబితాపై స్పష్టత లేదు...

- వసీమున్నిసా, 20 వార్డు కౌన్సిలర్, కాగజ్‌నగర్



కాగజ్‌నగర్ మున్సిపాలిటీ తయారుచేసిన ఎన్ఎంఆర్ కార్మికుల జాబితాలో స్పష్టత లేదు. అనర్హులకు చోటు కల్పించారు. చనిపోయిన వారి పేర్లు, ఉద్యోగ విరమణ పొందిన వారి పేర్లను కూడా పంపి వారి స్థానాల్లో ముడుపులిచ్చిన వారికి అవకాశం కల్పించారు. దీంతో అర్హులకు పూర్తిగా అన్యాయం జరిగింది. ఈ విషయంలో నేరుగా జిల్లా కలెక్టర్‌తో పాటు ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేశాం. న్యాయం జరిగేంత వరకు పోరాటం తప్పదు. చివరకు న్యాయ స్థానాన్ని కూడా ఆశ్రయించి నియామకంపై స్టే తెచ్చేందుకు కూడా వెనుకాడబోం.

గతంలోనే ఫిర్యాదు చేశాం..

- జానిమీయా, 8వవార్డు కౌన్సిలర్, కాగజ్‌నగర్



ఎన్ఎంఆర్ జాబితాలో పూర్తి స్థాయిలో అక్రమాలు జరిగాయని లిఖిత పూర్వంగా గతంలోనే ఫిర్యాదు చేశాం. అయినప్పటికీ అధికారులు ఏ మాత్రం స్పందించడం లేదు. ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేశాం. ఇప్పటికైనా పట్టించుకోకపోతే ఉద్యమిస్తాం. అర్హులైన ఎన్ఎంఆర్ కార్మికులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతాం.

గూడెం ఆలయంలో ప్రత్యేక పూజలు..

ఆధ్యాత్మికం



కొలువుదీరిన శ్రీ సత్యదేవుడు

- గూడెం శ్రీసత్యనారాయణస్వామి దేవాలయంలో ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు సుప్రబాతం, ఆరాధన, బాలబోగము.
- ఉదయం 7 గంటల నుంచి ధర్మదర్శనము, స్వామి తీర్థప్రసాదం వితరణ అర్చకుల పూజలు
- మధ్యాహ్నం 12:15 గంటలకు స్వామివారికి మహా నివేదన, హారతి, మంత్రపుష్పం.
- గూడెం దేవస్థానాన్ని మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు మూసివేస్తారు.
- ఆ సమయంలో ఆలయ కౌంటర్లు, కార్యాలయాలు కూడా మూసి ఉంటాయి.
- సాయంత్రం 6 గంటల నుంచి స్వామి వారికి బోగము, హారతి, మంత్రపుష్ప నివేదన.
- రాత్రి 7 గంటల సమయంలో గూడెం ప్రధానాలయం మూసివేస్తారు.

శ్రీసత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలు ఇలా..

- శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాల మొదటి బ్యాచ్ ఉదయం 9 గంటలకు, రెండో బ్యాచ్ ఉదయం 11గంటలకు, మూడో బ్యాచ్ సాయంత్రం 3.30 గంటల నుంచి నిర్వహిస్తారు. వ్రతం ఆచరించే భక్తులు పూలు పండ్లు, కొబ్బరికాయలు, మంగళహర తిప్లేటు, మాణిక్యాలు, చెంబు, గ్లాస్‌ను వెంటతెచ్చుకోవాల్సి ఉం టుంది. మిగిలిన సామూహిక వ్రత పూజా సామగ్రి ఆలయంలోనే అందజేస్తారు.

Employee Voice

ఉద్యోగి వాయిస్

ఉపాధ్యాయ బదిలీలు వెంటనే చేపట్టాలి

- ఎస్ కొండయ్య, డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు



శ్రీరాంపూర్ : ఉపాధ్యాయ, ఉద్యోగుల బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలి. రెండేళ్లుగా బదిలీలు, ఉద్యోగోన్నతులు లేక టీచర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. మానసిక వేదనకు గురవుతున్నారు. భార్యభర్తలు ఒకే ప్రాంతంలో కలిసి పనిచేసే అవకాశాన్ని కోల్పోతున్నారు. ఉద్యోగోన్నతులు లేకపోవడం వల్ల వేలాది మంది ఉపాధ్యాయులు పదవీ విరమణ అనంతరం ఆర్థికంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం ఓవైపు బంగారు తెలంగాణ నిర్మాణం అంటూ, మరోవైపు ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పట్టకుండా వ్యవహరించడం తగదు. ఉద్యోగోన్నతులు, బదిలీల వల్ల మారుమూల ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఎంతో మేలు చేసినట్లవుతుంది. అలాగే పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీరుతుంది. జిల్లాల్లో ఇప్పటికే అనేక ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు లేక ఇన్‌చార్జిలతోనే నడిపిస్తున్నారు. తద్వారా పాఠశాలల నిర్వహణ గాడితప్పుతున్నది. కనుక విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే ఉద్యోగోన్నతులు, బదిలీలు చేపట్టాలి. ఉమ్మడి జిల్లా పరిధిలోని మారుమూల పాఠశాలల్లో రెండేళ్లుగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కాకపోవడంతో విద్యావలంటీర్లతోనే నెట్టుకొస్తున్నారు. దీంతో నాణ్యమైన విద్య అందడం లేదు. వెంటనే డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి.

సబ్సిడీ గొర్రెలు.. సచ్చిపోతున్నాయి

● ఇప్పటి వరకూ ఏడు గొర్రెలు మృతి ● ఎమ్మెల్యే సోయం బాపురావు పంపిణీ చేసిన అరగంటకే ఒక గొర్రె మృతి



మృతి చెందిన గొర్రెతో లబ్ధిదారుడు

సిరికొండ: ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలు మృత్యువాత పడుతున్నాయి. ఐదు రోజుల్లో 7 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. దీంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ చేతుల మీదుగా పంపిణీ చేసిన గొర్రె కొద్ది సేపటికే మరణించింది. సిరికొండ మండల కేంద్రంలో 30 మందికి ఎంపిక చేశారు. ఒక్కొక్కరికి 21 గొర్రెల చొప్పున 75 శాతం సబ్సిడీతో లబ్ధిదారులకు ప్రభుత్వం గొర్రెలను అందజేసింది. మహారాష్ట్ర నుంచి వీటిని తీసుకవచ్చారు. 22 మందికి అందిచగా మరో 8 మంది లబ్ధిదారులకు గొర్రెలు అందించాల్సి ఉంది. ఆదిలోనే ఇవి మృత్యువాత పడటంతో వారు ఆందోళన చెందుతున్నారు. వాటిని లబ్ధిదారులు తెచ్చుకొని వారం రోజులు కూడా గడువ లేదు. ఇప్పటికే ఏడు గొర్లు మృత్యువాత పడ్డాయి. కాల్వ అంజయ్యకు చెందిన రెండు గొర్లు, కాల్వ లస్మన్నకు చెందిన రెండు, లక్కం మల్లేష్, సందే వేగి మల్లయ్య, బత్తిని దత్తులకు చెందిన ఒక్కోటి చొప్పున గొర్రెలు మరణించాయి. అంజయ్య, దత్తులను చెందిన మరో మూడేసి గొర్లు ప్రాణాలతో పోరాడుతున్నాయి. లక్కం మల్లేష్‌కు చెందిన గొర్రె ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేసిన అరగంటకే చనిపోయింది. వర్షాకాలం కావున ప్రభుత్వం అందజేసిన ఈ గొర్రెలు బతుకుతాయో లేదో అన్న అనుమానం లబ్ధిదారుల్లో నెలకొంది.

నిమోనియా వ్యాధితో మరణిస్తున్నాయి

- పశువైద్యాధికారి ఫర్వేజ్ అహ్మద్



ప్రభుత్వం సబ్సిడీపై పంపిణీ చేసిన గొర్రెలు వాతావరణం తట్టుకోలేక, నిమోనియా వ్యాధితో మరణిస్తున్నాయి. ఇప్పటి వరకు ఏడు గొర్లు మరణించాయి. వెను వెంటనే సిబ్బందిని అప్రమత్తం చేసి వైద్య చికిత్సలు అందిస్తున్నాం. లబ్ధిదారులు ఆందోళన చెందవద్దు. వాటికి బీమా సౌకర్యం ఉంది. ఆర్థిక సహాయం అందుతుంది.

మందులను అందుబాటులో ఉంచాలి

- సిరికొండ యాదవ సంఘం అధ్యక్షుడు రాజన్న



సబ్సిడీపై ఇచ్చిన గొర్రెలు సచ్చిపోతున్నాయి. ప్రభుత్వం మందులను అందుబాటులో ఉంచాలి. వ్యాధి సోకిన వెంటనే పశువైద్య అధికారులను సంప్రదిస్తున్నాం. వారి వద్ద సరిపడా మందులు లే వు. ఉన్నవాటితోనే చికిత్సలు చేస్తున్నారు. లేని మందులను రాసిస్తే బయట నుంచి కొనుగోలు చేస్తున్నాం. ఇప్పటి వరకు ఏడు గొర్లు చనిపోయాయి. మరికొన్ని అనారోగ్యంతో ఉన్నాయి.

మూడు గొర్లు చనిపోయాయి

- కాల్వ అంజయ్య, లబ్ధిదారుడు (సిరికొండ)



తెచ్చిన మూడు రోజులకే మూడు గొర్లు సచ్చిపోయాయి. మరో మూడు సచ్చిపోయే స్థితిలో ఉన్నాయి. వాటిని కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేస్తు న్నాం. మందులు అందుబాటులో లేవు. నిర్మల్, ఆదిలాబాద్ ప్రాంతాలకు వెళ్లి అధిక ధరలకు మందులను కొనుగోలు చేసి చికిత్సను అందిస్తున్నాం. వైద్యులు అందుబాటులో ఉండాలి.

ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

● మంత్రి జోగు రామన్నకు పంచాయతీ ఇంజనీర్ల వినతి



మంత్రికి వినతి పత్రం ఇస్తున్న ఇంజనీర్లు

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్‌లో సబ్‌డివిజన్ పంచాయతీరాజ్ క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్‌లో పనిచేస్తున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేవిశ్రీకాంత్ ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం రాష్ట్ర మంత్రి జోగు రామన్నకు పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్‌లు వినతిపత్రం అందించారు. ఏఈఈ దేవిశ్రీకాంత్ ఆత్మహత్యకు ఆ శాఖపై అధికారుల ఒత్తిళ్లే కారణమని ఫిర్యాదుదారులు ఆరో పిచారు. ఈఈ క్వాలిటీ కంట్రోల్ రఘువీరా టరెడ్డి వేధింపులు భరించ లేకనే దేవిశ్రీకాంత్ ఆత్మహత్య చేసుకున్నార్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని పంచాయతీరాజ్ ఇంజనీర్లు అందరూ ఖండిస్తున్నామన్నారు. పై అధికారుల వేధింపుల వల్లనే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు దేవిశ్రీకాంత్ తన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడని, దీనిపై వెంటనే ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన మంత్రి జోగురామన్న దేవిశ్రీకాంత్ ఆత్మహత్యపై విచారణ జరిపించి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా బాధిత కుటుంబానికి తగిన విధంగా న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు చందుజాదవ్, శైలేందర్‌రాథోడ్, రవిప్రకాష్, అసిస్టెంట్ డిప్లోమా ఈఈ జగదీశ్వర్, శైలేందర్‌కుమార్, బి.ప్రకాష్, రాజేశ్, ట్రెజరి ఉద్యోగుల సంఘం నాయకుడు రాజేందర్‌దేశ్‌పాండే, ఇంజనీర్లు రఫత్‌అలీ తదితరులున్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు



నిందితులతో టు టౌన్ సీఐ

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వడ్డెర కాలనీలో షేక్ రుస్తుం ఇంట్లో పేకాట ఆడుతున్న 11 మంది పేకాట రాయుళ్లను టూ టౌన్ సీఐ స్వామి చేశారు. విలేకరుల సమావేశంలో సీఐ నిందితులను, స్వాదీనం చేసుకున్న నగదు, తొమ్మిది సెల్‌ఫోన్లను ప్రవేశపెట్టారు. వడ్డెర కాలనీలోని షేక్ రుస్తుం ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు తమకు వచ్చిన ముందస్తు సమాచారం మేరకు దాడి నిర్వహించామన్నారు. ఇంటి యజమాని షేక్ రుస్తుంతో పాటు మరో 10 మంది లతీఫ్‌ఖాన్, గంగం సురేష్, షేక్ అంజాద్, వజీర్‌ఖాన్, సాజిద్ హుస్సేన్, షేక్ రహమాన్, అఫ్జల్‌ఖాన్, షేక్ హౌస్, ప్రేంకుమార్, సయ్యద్ జాఫర్లను అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరి నుంచి రూ.98వేల నగదు, తొమ్మిది సెల్‌ఫోన్లను స్వాదీనం చేసుకున్నామని తెలిపారు. కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు సీఐ పేర్కొన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

అవ్వ.. నీకు దిక్కెవరు?

● బాసరలో వృద్ధురాలిని వదిలేసిన బంధువులు



తనవారి కోసం ఎదురుచూస్తున్న అవ్వ

బాసర: మనుషుల్లో జాలీ, కరుణ, ప్రేమ వంటి అనురాగాలు, బంధుత్వాలు రోజు రోజుకు దిగజారిపోతున్నాయి. ఇలాంటి ఘటనే మంగళవారం బాసరలో చోటుచేసుకుంది. పిల్లలు లేని ఓ అవ్వను భారంగా భావించి సంబంధికులు వదిలించుకున్నారు. ఆర్మూర్ మండలం కలూర్ గ్రామానికి చెందిన గంగవ్వ, ఆమె భర్త విఠల్‌కు పిల్లలు లేరు. భర్త చనిపోవడంతో గంగవ్వ ఒంటరైంది. మేనల్లుడి వద్దనే ఉం టుంది. ఈ క్రమంలో ఏమైందో ఏమో తెలియదు కానీ, మంగళవారం ఊరికి వెళ్దామని చెప్పి గంగవ్వను ఆటోలో ఎక్కించారు. ఉదయం ఏడు గంటలకు వదిలేసి వెళ్లారు. 80 సంవత్సరాల వయస్సున్న ఆ వృద్ధురాలు తన వాళ్లు కనడకపోయే సరికి తల్లడిల్లిపోతోంది. కదిలిస్తే కన్నీటి పర్యంతమవుతోంది. కాగా, ఊరు కాలూర్ అని.. బ్యాంకు సమీపాన ఉంటామని, మేనల్లుడు వడ్ల నర్సయ్య తనను వదిలేసి వెళ్లాడంటూ విలపిస్తోంది. ఆలయానికి వచ్చిన భక్తులు ఇచ్చిన ఆహారం తీసుకుంటూ ఆలయం మెట్లపై కూర్చుని తన వాళ్ల కోసం దీనంగా ఎదురుచూస్తోంది. ఈ వయసులో అవ్వకు ఎదురైన కష్టాలను చూసి గుడికి వచ్చిన భక్తులు చలించిపోతున్నారు.

'నిమజ్జనానికి పకడ్బందీ చర్యలను చేపట్టాలి'



బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎస్పీ

భైంసా: నిర్మల్ జిల్లా భైంసా పట్టణ పరిధిలో వినాయక చవితి సందర్భంగా పోలీసుశాఖ చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ విష్ణు ఎస్ వారియర్ మంగళవారం పర్యవేక్షించారు. భైంసా డీఎస్పీ అందే రాములు, టౌన్ సీఐ రఘు కలిసి పట్టణంలో పర్యటించారు. నిమజ్జనాన్ని నిర్వహించే గడ్డెన్న వాగు ప్రాజెక్టును పరిశీలించారు. నిమజ్జనం, బక్రీద్ పర్వదినం ఒకే రోజు వస్తున్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డీఎస్పీ అందేరాములు, టౌన్ సీఐ రఘులను ఎస్పీ ఆదేశించారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

భైంసారూరల్: నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని చుచుంద్ గ్రామానికి చెందిన గాయక్‌వాడ్ సిద్ధిరామ్(60) సోమవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిద్ధిరామ్ పది సంవత్సరాలుగా మూత్ర పిండాల వ్యాధితో బాధపడుతున్నాడు. ఎన్నో ఆసుపత్రుల్లో వైద్యం చేయించినా నయం కాలేదు. ఇటీవల వ్యాధి తీవ్రత పెరిగి శారీరకంగా నొప్పులు ఎక్కువయ్యాయి. దాంతో మానసికంగా కుంగిపోయాడు. జీవితంపై విరక్తి చెందిన ఆయన సోమవారం రాత్రి ఇంట్లో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి భైంసా ఏరియా తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

ఆంధ్రజ్యోతి
బోథ్
ఆదిలాబాద్ । బుధవారం 30 ఆగస్టు 2017

ఎంఆర్ టీకాలు వేసిన వైద్య సిబ్బంది

బోథ్: మండల కేంద్రంలోని స్థానిక ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో మంగళవారం వైద్య సిబ్బంది విద్యార్థులకు ఎంఆర్ టీకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్ టీకా అవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరికీ ఎంఆర్ టీకాలు వేయించుకోవాలని వారు కోరారు పాఠశాలలోని 300 మంది విద్యార్థులకు ఉదయం నుంచి సాయంత్రం వరకు సూపర్‌వైజర్ కళావతి, ఏఎన్‌ఎం మనోహర, సుమంగళిల ఆధ్వర్యంలో టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో గ్రామ పంచాయతీలు

- వినియోగంలోకి రాని ఈ-పంచాయతీ సేవలు..
- శిథిలావస్థలోకి మారిన భవనాలు..
- పట్టించుకోని అధికారులు, పాలకులు..

ఇచ్చోడ: ఓ వైపు గ్రామ పంచాయతీలన్ని ఈ-పంచాయతీలుగా మారుస్తూ, గ్రామ పంచాయతీల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ఓ వైపు ప్రభుత్వం ఉపన్యాసాలు చేస్తుంటే.. ఆచరణలో పరిశీలిస్తే మాత్రం అవి కానరావడం లేదు.. దీంతో ప్రజాప్రతినిధు మాటలు నీటి మీద రాతలు అనే చందంగా మారి పోయిందనడంలో అతిశయోక్తి లేదు. గ్రామీణ స్థాయిలో ప్రజలకు అన్ని సౌకర్యాలు, ప్రజా అవసరాలు, పంచాయతీలలోనే పరిష్కరించేలా మూడేళ్ల క్రితం ఈ పంచాయతీలను ప్రారంభించింది. ఒక్కో పంచాయతీకి వేల నిధులు వెచ్చించి కంప్యూటర్‌లను సైతం కొనుగోలు చేసి పంచాయతీలకు అప్పగించింది ప్రభుత్వం. మండలంలో 19 గ్రామ పంచాయతీలకు గాను ఏ ఒక్క గ్రామ పంచాయతీలో కంప్యూటర్, ఇంటర్నెట్ సౌకర్యం కానీ కల్పించ లేక పోయింది. దీంతో ప్రభుత్వ లక్ష్యం ఆదిలోనే నీరుగారి పోయింది. కొన్ని పంచాయతీల్లో కనీస సౌకర్యాలకు సైతం నోచుకోక పోవడంతో సమస్యల వలయంలో కొట్టు



కూలే స్థితిలో ఆడేగామ పంచాయతీ భవనం

మిట్టాడుతున్నాయి. 50 ఏళ్ల క్రితం నిర్మించిన పంచాయతీ భవనాలు కూలే స్థితిలో పగుళ్లు తేలినా గాని అధికారులు, ప్రజా ప్రతినిధులు గాని పట్టించు కోవడం లేదనే ఆరోపణలున్నాయి. మండలంలోని ఆడేగామ(కె) పంచాయతీకి రూ.15 లక్షలకు పైగా గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణం కోసం 5 ఏళ్ల క్రితం నిధులు మంజూరు చేసినట్లు ఉప సర్పంచ్ మల్లేశ్వర్‌రెడ్డి తెలిపారు. నేటికి భవన నిర్మాణానికి స్థలం సరిపోదనే సాకుతోనే పనులు ప్రారంభం కాలేదు. పాత భవనంలోనే నిర్మాణం చేపడితే రోడ్డు విస్తర్ణలో భవనం కూల్చుతారనే ప్రజలు అంటున్నారు. ఉన్న గ్రామ పంచాయతీని మరమ్మత్తు చేస్తే లక్షల్లో నిధులు ఖర్చు అవుతాయని, నిధులు లేవని పంచాయతీ అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు స్ప ందించి పంచాయతీ భవన నిర్మాణం చేపట్టి గ్రామ పంచాయతీ ప్రజలకు సుపరిపాలన అందించేలా గాంధీ కలలు కన్న గ్రామ స్వారాజ్యం స్థాపినకు కృషి చేయాల్సింది ఎంతైనా ఉంది.

అధికారులకు విన్నవించాం



జిల్లా పంచాయతీ అధికారులకు పలుమార్లు వి న్నవించినా భవన నిర్మాణం చేపట్టడం లేదు. అదే విధంగా ఇప్పుడైనా పంచాయతీ భవన నిర్మాణంలో నూతన భవనం నిర్మించినట్లయితే స్థలం సరిపోదనే, కొత్త స్థలాన్ని ప్రభుత్వం కేటాయిస్తే భాగుంటుంది. నిధులు వచ్చి మూడేళ్లు దాటిందని, పంచాయతీ నిర్మాణం ఎక్కడ చేయాలో జిల్లా పంచాయతీ అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ చెప్పక పోవడంతోనే జాప్యం అయిందన్నారు. నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు స్పందించి పంచాయతీ నిర్మాణానికి కృషి చేయాలి.

- సిడాం వెంకటి, సర్పంచ్

మత్తడి వాగు ప్రాజెక్టుకు కొత్త నీరు



మత్తడి వాగు ప్రాజెక్టు

తాంసి: గత మూడు రోజుల నుంచి కురుస్తున్న తేలికపాటి వర్షాలతో మత్తడి వాగు ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుంది. అంతగా నీరు లేని ప్రాజెక్టులోకి కొత్త నీరు వస్తుండటంతో ప్రాజెక్టుకు జలకల వస్తుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 277.5కాగా ప్రస్తుతం 276.5కు చేరుకుంది. ప్రాజెక్టులోకి 130 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుకుంది. మొన్నటి వరకు ఇక ప్రాజెక్టులోకి నీరు రాదు, తమ పంటలు పండవేమోనన్న ఆందోళన చెందిన రైతులకు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు కొంత ఊరట కలిగిస్తున్నాయి.

'సంఘటితంగా ఉంటేనే సమస్యల పరిష్కారం'

తాంసి: సంఘం సభ్యులంతా సంఘటితంగా ఉన్నప్పుడే కలిసి పోరాటం చేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చని విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని కప్పర్ల గ్రామంలో ఆ సంఘం సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కులస్తులు నేటికి చాలా కుటుంబాల్లో కడుపునిండా తిండిలేని జీవితాలను వెల్లదీస్తున్నాయని, ప్రభుత్వం తమకు సహకరించాలన్నారు. రెక్కలు ముక్కలు చేసుకొని కష్టపడుతున్న ఆశించిన ఫలితం దక్కడంలేదన్నారు. తమ సంఘం సభ్యుల సహాయార్థం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తామని దీని కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సంఘం సభ్యులంతా ఏకతాటిపై వచ్చి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇందులో సంఘం నాయకులు వామన్, కిష్టన్న, చినగంగన్న, బాలకిష్టు, తదితరులున్నారు.

గణేష్ మండపాలను పరిశీలించిన ఎస్ఐ

బోథ్: మండలంలోని పలు గ్రామాల్లో ప్రతిష్ఠాపించిన గణేష్ మండపాలను మంగళవారం బోథ్ ఎస్ఐ శ్రీనివాస్ పరిశీలించారు. మండలంలోని కౌఠ (బి), ధన్నూర్, కన్నుగ్ట్ట, మండల కేంద్రంలోని గణేష్ మండపాలను సందర్శించి పలు సూచనలు అందించారు. విగ్రహాల వద్ద రాత్రి పూట ఇద్దరు లేక ముగ్గురు యువకులు తప్పని సరిగా పడుకొని కాపలగా ఉండాలని సూచించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకొని నిమజ్జనం రోజున ప్రభుత్వ నిబంధనల ప్రకారం కార్యక్రమాలు చేసుకోవాలన్నారు. కొన్ని మండపాల వద్ద రాత్రి పూట పేకాట ఆడటంతో పాటు మద్యం సేవిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ విషయంలో చర్యలు తప్పవని పేర్కొన్నారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

తాంసి: తాంసి, భీంపూర్ మండలాల్లోని పంటలకు సోకిన తెగుళ్లను గుర్తించేందు కోసం మండల వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం ఆయా గ్రామాల్లోని పంట పొలాల్లో సందర్శించారు. పంటలకు సోకిన తెగుళ్ల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో మార్పులు సంభవించడం వల్ల పంటలకు తెగుల్లు వ్యాపిస్తున్నాయని ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా పలు విషయాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భీంపూర్, తాంసి, నిపాని, వడూర్, గ్రామాల ఏఈవోలున్నారు.


డ్వాక్రా మహిళలకు మొక్కల పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

తాంసి: మండలంలోని పొన్నారి గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళలకు మంగళవారం వివిధ రకాల మొక్కలను ఏపీఎం వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ కాలుష్యాన్ని కాపాడేందు కోసం చెట్లు ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరు తన వంతు బాధ్యతగా కనీసం 5 మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రమణ, సర్పంచ్ భోజన్న, ఉప సర్పంచ్ దేవేందర్, వీడీసీ అధ్యక్ష, కార్యదర్శులు అయ్యా, అశోక్‌లు పాల్గొన్నారు.

బోథ్‌లో ఆకట్టుకుంటున్న గణనాథుడు





పచ్చని గుట్టల నడుమ ఏర్పాటు చేసిన గణనాథుడు.. ఆకట్టుకుంటున్న సేద బావి

బోథ్: మండల కేంద్రంలోని సట్న జిన్నింగ్ యాజమాన్యం వారు ప్రతిష్ఠించిన గణనాథుడు పట్టణ ప్రజలను ఆకర్షిస్తుంది. విగ్రహా ప్రతిష్ఠాపనకు వారం రోజుల ముందు నల్లని మట్టితో గోధుమలు అలుకడంతో పచ్చని గడ్డి వెలిసింది. దీంతో ఇరు వైపులా మొలకెత్తిన గోధుమ విత్తనాలతో గుట్టల మధ్యన గణనాథుడు సేద తీరినట్టుగా ఆకట్టుకుంటుంది. మరో వైపు గణనాథుని ముందు ప్రతిష్టాపించిన శివుడికి గణనాథుడు జలాభిషేకం చేస్తున్నట్లుగా శివలింగంపై నీళ్లు వచ్చి పడుతుండటంతో చూసే వారు మంత్రముగ్దులవుతున్నారు. గణనాథుని వద్ద కృతిమంగా ఏర్పాటు చేసిన బావిలో నుంచి నీరు గణేష్ విగ్రహం వద్దకు చేరి అక్కడి నుంచి శివలింగాన్ని అభిషేకిస్తున్నారు. జిన్నింగ్ యజమాన్యం వారు ఏర్పాటు చేసిన గణనాథున్ని చూసేందుకు భక్తులు ఆసక్తి కనబరుస్తున్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

నేరడిగొండ: మండల కేంద్రంలోని శబరి మాత ఆశ్రమం వద్ద ప్రతిష్ఠించిన వినాయకుడితో పాటు గంభీర్‌తాండ, కోర్టికల్, వడూర్, బుగ్గారాం గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది. నిమజ్జనోత్సవం సందర్భంగా గ్రామాల్లో ప్రధాన వీధుల గుండా శోభయాత్రలు నిర్వహించగా యువకులు నృత్యాలు, దాండియా ఆటలు ఆకట్టుకున్నాయి. కాషాయ రంగు వస్త్రాలు ధరించి యువకులు శోభయాత్రలో పాల్గొన్నారు. ఆయా మండపాల వద్ద చివరి సారిగా గణనాథులకు పూజలు చేసి అన్నదానం చేశారు. గ్రామ సమీ పంలో గల చెరువులు, వాగులలో వినాయక నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకన్న బందోబస్తు ఏర్పాటు చేశారు.

జోనల్ స్థాయి పోటీలకు విద్యార్థినుల ఎంపిక



పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

నేరడిగొండ: మండలంలోని లఖంపూర్ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థినీలు ధనలక్ష్మి, ఆత్రం లక్ష్మిలు జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు రాథోడ్‌ప్రకాష్ తెలిపారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి అండర్-14 ఖోఖో కబడ్డీ పోటీలలో మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం మంగళవారం అభినందించారు. చదువులతో పాటు క్రీడల్లో రాణించి లఖంపూర్ ఆశ్రమ పాఠశాలకు మంచి గుర్తింపు అందిస్తున్న విద్యార్థినిలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ రాధా, ఉపాధ్యాయ బృందం ఉత్తంరావు, శంకర్, చంద్రశేఖర్, తుక్డాజి బాపురావు, లాలురాం, తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ మంజూరుతో గ్రామస్థుల్లో హర్షం



సబ్‌స్టేషన్ నిర్మాణ స్థలంలో రైతులు

తాంసి: భీంపూర్ మండలంలోని నిపాని గ్రామానికి ఎట్టకేలకు 33/11 కేవీ సబ్‌స్టేషన్ మంజూరైంది. గత కొన్ని ఏళ్లగా సబ్ స్టేషన్ కోసం ఎదురు చూస్తున్న స్థానికుల కల నెరవేరింది. సోమవారం రాత్రి సబ్ స్టేషన్‌కు నిధులు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడంతో గ్రామస్తుల్లో ఆనందం నెలకొంది. ఈ సందర్భంగా మంగళవారం గ్రామస్థులు సంబరాలు జరుపుకున్నారు. సుమారు రూ. కోటి వ్యయంతో నిర్మించనున్న ఈ సబ్‌స్టేషన్ వల్ల సుమారు 9 గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందనుంది. సబ్‌స్టేషన్ నిర్మాణానికి గ్రామస్తులు ఎకరం భూమి కూడా విరాళంగా ఇవ్వనున్నారు. సబ్‌స్టేషన్ మంజూరు కోసం రాష్ట్ర మంత్రి జోగు రామన్న, ఎంపీ నగేష్, ఎమ్మెల్యే బాపురావుల కృషి ఎంతో ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు.

శాంతి సామరస్యాలతో గణేష్ నిమజ్జనాన్ని నిర్వహించాలి: సీఐ

తలమడుగు: శాంతి సామరస్యాలతో గణేష్ నిమజ్జనాన్ని నిర్వహించుకోవాలని ఆదిలాబాద్ రూరల్ సీఐ పురుషోత్తమచారి కోరారు. మంగళవారం మండలంలోని దేవాపూర్, బరంపూర్, తలమడుగు గణేష్ మండపాలను తనిఖీ చేశారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వారం రోజుల పాటు నిర్వహించే గణేష్ ఉత్సవాలను శాంతి సామరస్యాలతో నిర్వహించుకోవాలన్నారు. అదే విధంగా నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా యువజన సంఘాల సభ్యులు పోలీస్ సిబ్బంది సహకరించాలన్నారు. నిమజ్జన సమయంలో అనుమతులు లేకుండా డీజే సౌండ్ సిస్టంను ఉపయోగిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట ఎస్ఐ సుబ్బారావు, పోలీస్ సిబ్బంది రాజన్న, ప్రకాశ్, యువజన సంఘాల సభ్యులున్నారు.

ఓపెన్ స్కూల్‌కు దరఖాస్తుల ఆహ్వానం

జైనథ్: మండల కేంద్రమైన జైనథ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించే దూరవిద్య ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జైనథ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, మండల క్లస్టర్ కోర్డినేటర్ విజయసారథి మంగళవారం తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ 4వ తేదీ వరకు తమ పాఠశాలలో ఫీజు చెల్లించాలన్నారు. అపరాధ రుసుంతో సెప్టెంబర్ 14వ తేదీ వరకు ఫీజు చెల్లించి ప్రవేశం పొందవచ్చని ఆయన తెలిపారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు ఫీజు రాయితీ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని బడీడు, బడి బయట, ఇతర ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోర్డినేటర్ పేర్కొన్నారు.

పేదల అభివృద్ధి కోసమే ప్రభుత్వ పథకాలు

● మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేదల కోసమేనని రాష్ట్ర అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. మంగళవారం పట్టణంలోని వడ్డెర కాలనీలో టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 500మంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం 72 పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఇవి పేద ప్రజల కోసమేనని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బతుకమ్మ పండుగకు రేషన్ కార్డు ఉన్న ప్రతీ ఒక్క మహిళకు చీరలు అందిస్తున్నామన్నారు. ఆదిలాబాద్‌లోని వడ్డెర కాలనీలో జరిగిన కార్యక్రమంలో పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు అభివృద్ధి సాధించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ప్రజలు ఆదరించినప్పుడే ప్రభుత్వం సంక్షేమ పథకాలు ముందుకెళ్తాయన్నారు. ఇప్పటికే ప్రభుత్వం మ్యానిఫెస్టోలో లేని పథకాలను కూడా ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రవేశ పెట్టి అమలు చేస్తుందన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా ప్రజలకు, రైతులకు సాగు, తాగునీరును అందిస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటుందని ఏ సమస్యను పరిష్కరించడానికైనా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బాలూరి గోవర్ధన్‌రెడ్డి, సాజిదోద్దీన్, జోగు ప్రేమేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరే.రాజన్న, గ్రంథాలయ చైర్మన్ రౌతు మనోహర్, వడ్డెర నాయకులు గట్టయ్య, నాగన్న, కౌన్సిలర్లు, పలువురు టీఆర్ఎస్వీ నాయకులు వేణుగోపాల్‌యాదవ్, శివకుమార్, కాళ్ల విఠల్, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారికి కండువా వేస్తున్న మంత్రి

క్రీడలతో జిల్లాకు గుర్తింపు తీసుకురావాలి..

జిల్లాలో ఎందరో ప్రతిభ గల క్రీడాకారులున్నారని వారందరు జిల్లాకు క్రీడల్లో రాణించి మంచి గుర్తింపు తీసుకురావాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన క్రీడాదినోత్సవ వానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆనంతరం క్రీడా జ్యోతి వెలిగించి క్రీడా ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ వల్లే దేశంలో హాకీ క్రీడకు ఎంతో గుర్తింపు వచ్చిందన్నారు. మన జాతీయ క్రీడా హాకీకి ఆయన ఎంతో వన్నెతెచ్చాడన్నారు. జిల్లాలో హాకీ క్రీడాకారులకు కూడా ప్రత్యేక ప్రోత్సాహాన్ని అందించి క్రీడను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో రాణించి జిల్లాకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ దోనిజ్యోతి, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల మహిళ శిశు సంక్షేమ శాఖ చైర్‌పర్సన్ కస్తాల ప్రేమల, ఆదిలాబాద్ జెడ్పీటీసీ ఇజ్జగిరి అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరే.రాజన్న, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్‌రెడ్డి, డీఎస్‌డీవో వెంకటేశ్వర్లు, పలువురు పీఈటీలు, టీఆర్ఎస్ నాయకులు, హాకీ క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ప్రాజెక్టులో పడి వృద్ధుడి మృతి

బజార్‌హత్నూర్: మండలంలోని దేగామ గ్రామానికి చెందిన మల్కం నారాయణ(60) అనే మంగళవారం ప్రమాదవశాత్తు దేగామ ప్రాజెక్టులో పడి మృతి చెందాడు. కానిస్టేబుల్ రాము తెలిపిన వివరాల ప్రకారం... దేగామ గ్రామానికి చెందిన మల్కం నారాయణ మంగళవారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకోవడానికి ప్రాజెక్టుకు వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందాడని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

దొరికిన పర్సు అందజేసిన తాంసి వాసి

తాంసి: తాంసి గ్రామానికి చెందిన మేస్రం రుపేష్ అనే వ్యక్తి మంగళవారం సాయంత్రం గ్రామ సమీపంలో పర్సు దొరికింది. ఇందులో తలమడుగు మండలానికి చెందిన బుజంగ్‌రావు అనే వ్యక్తి సంబంధించిన అడ్రస్‌తో కూడిన సమాచారం ఉండటంతో ఈ విషయాన్ని తాంసి పోలీసులకు సమాచారమందించారు. వెంటనే పోలీసులు సంబంధిత వ్యక్తిని గుర్తించి మంగళవారం రాత్రి ఆదిలాబాద్ రూరల్ సీఐ సమక్షంలో ఆ పర్సును అందజేశారు. ఇందులో రూ.1800 నగదుతో పాటు ఏటీఎం కార్డులు, ఇతర విలువైన సమాచారం ఉంది. ఈ సందర్భంగా మేస్రం రుపేష్‌ను సీఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ గంగాధర్, సిబ్బంది జనార్ధన్‌రెడ్డి, యాకుబ్, సంతోష్, తదితరులున్నారు.

'ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలి'

ఆదిలాబాద్‌టౌన్: జర్నలిస్టుల ఆరోగ్య కార్డులను ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్. భీమ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 281 మందికి అక్రిడిటేషన్లు మంజూరు చేయడం జరిగిందని, ఇందులో ఇప్పటికే 227 మందికి యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లు పంపడం జరిగిందన్నారు. సోమవారం నాటికి కేవలం 32మంది మాత్రమే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. 32మంది దరఖాస్తులను పరిశీలించి, అప్రూవల్ చేయగా 22మందికి ఆరోగ్య కార్డులు నేరుగా వారి వారి మెయిల్‌ల ద్వారా డౌన్‌లోడ్ చేసుకున్నట్లు తెలిపారు. యూజర్ ఐడీ గాని వారు వారి యొక్క సెల్ నెంబర్లు, ఈ-మెయిల్ ఐడీ నమోదు చేయనందున పంపలేదన్నారు. యూజర్ ఐడీ రానివారందరు జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో సంప్రదించి, వారి సెల్ నెంబర్లు, మెయిల్ ఐడీలు తెలియజేయాలని కోరారు. రెండవ విడతలో మంజూరైన వారికి మొదటి జాబితాలోని వారికి అక్రిడిటేషన్ కార్డులు రాని వారికి వారం లోగా కార్డులు అందజేస్తామన్నారు.

ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు షెల్టర్

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్‌చౌక్, కలెక్టర్ చౌరస్తాలో చెట్ల కింద బస్సులు నిలుపడం వల్ల ప్రయాణికులు ఇబ్బందితో పాటు ట్రాఫిక్‌కు కూడా ఇబ్బంది ఏర్పడుతున్నందున స్థానిక ఆర్‌అండ్‌బీ కార్యాలయం పక్కకు ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు షెల్టర్ సిద్ధం చేసినట్లు ఇన్‌చార్జీ డీఎం కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు ఎన్టీఆర్‌చౌక్‌లోని అగ్నిమాపక శాఖ కార్యాలయం వద్ద, కలెక్టర్ చౌరస్తాలోని వేప చెట్టు కింద బస్సుల కోసం ఎదురు చూడకుండా ఈ బస్సు షెల్టర్ వద్ద బస్సులను ఆపి ప్రయాణించాలని కోరారు. పలువురు ప్రయాణికుల సౌకర్యార్థం కుప్టి గ్రామం వద్ద నిర్మల్, ఆదిలాబాద్ నుంచి వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్సులను ఉమ్మడి జిల్లా ఆర్‌ఎం రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు ఆపడం జరుగుతుం దన్నారు.

సీపీఎస్ రద్దు నిరసన పోస్టర్ల విడుదల

ఆదిలాబాద్‌టౌన్: కేంద్రం ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఈ నెల 30న నిరసన ర్యాలీ చేపట్టనున్నట్లు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అశోక్, వనజారెడ్డిలు తెలిపారు. మంగళవారం స్థానిక టీఎన్జీవోస్ భవనంలో చేపట్టే నిరసన కార్యక్రమ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఉద్యోగులు నవీన్‌కుమార్, గోపి, సుజాత, నవీన్, వెంకటేష్, రమేష్, రాజేష్, దీపక్‌కుమార్, సాహెబ్‌రావు పవర్, సంతోష్, నవనీత్‌రెడ్డి, సురేందర్, కిషోర్‌కుమార్, ప్రవీన్, ముజాఫర్ హుస్సేన్ తదితరులున్నారు.

ఖిలాఫత్ దివాస్ దీక్ష గోడ ప్రభుత్వం విడుదల

బజార్‌హత్నూర్: తెలంగాణ స్టేట్ కంట్రీబ్యూషన్ పెన్షన్ స్కీం ఎంప్లాయి అసోసియేషన్ ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దు చేయాలని సెప్టెంబర్ 1న నిర్వహించే ఖిలాఫత్ దివస్ దీక్షలో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనాలని మండల అధ్యక్షుడు రాథోడ్ మనోజ్‌కుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని విద్య వనరుల కేంద్రంలో ఇన్‌చార్జీ ఎంఈవో సదానందంకు సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పత్రం అందించి, గోడ ప్రతులను విడుదల చేశారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునః ప్రారంభించాలనే లక్ష్యంతో జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు సెప్టెంబర్ 1న ఖిలాఫత్ దివాస్ దీక్షలో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జాదవ్ సంజీవ్ నాయక్, కోశాధికారి సాయిప్రసాద్ (పంచాయతీకార్యదర్శి), పీఆర్టీయూ మండల అధ్యక్షుడు చంద్రకాంత్‌బాబు, టీయూటీఎఫ్ మండల అధ్యక్షుడు జి. రమేష్ కంటే రాజశేఖర్, శ్రీనివాస్, ఏఈవో రమేష్, సంజీవ్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మిని సద్వినియోగం చేసుకోండి

● ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

సిరికొండ: ఆడ బిడ్డల వివాహానికి ఆర్థిక సహాయం కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాల కింద మంజూరైన 11మంది లబ్ధిదారులకు రూ.8లక్షల2160ల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాల క్రింద మొదట ప్రభుత్వం రూ.51 వేలు ఇవ్వగా అవి ఎటూ సరిపోక పోవడం వల్ల వాటిని రూ.75116లకు పెంచి అందజేయడం జరుగుతుందన్నారు. పేద మహిళ గర్భిణీ నుంచి నవమాసాలు మోసే వరకు తల్లి బిడ్డ క్షేమంగా, మంచి పౌష్టికాహారం తీసుకునేందుకు రూ.12వేల ఆర్థిక సహాయం అందజేస్తుందని, ఆడబిడ్డ జన్మించినట్లయితే మరో వెయ్యి అదనంగా అందజేస్తుంది. ప్రతీ ఒక్కరు పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.


కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

గొర్రెలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మండల కేంద్రంలో మంగళవారం యాదవులకు బోథ్ ఎమ్మెల్యే రాథోడ్‌బాపురావు గొర్రెలు పంపిణీ చేశారు. మొత్తం 30 యూనిట్లకు గాను 22 యూనిట్లకు చెందిన గొర్రెలు సిరికొండకు చేరుకున్నాయి. లబ్ధిదారులకు ఎమ్మెల్యే వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరికొండ తహసీల్దార్ జాదవ్ శివలాల్, డిప్యూటీ తహసీల్దార్ త్రియంబక్‌రావు, మండల పశువైద్య అధికారి పర్వేజ్ అహ్మద్, ఎంపీటీసీ సభ్యురాలు పూలతాయి, సిరికొండ, వాయిపేట్ సర్పంచ్‌లు పెంటన్న, శేశరావు, ఇచ్చోడ పీఏసీఎస్ డైరెక్టర్ అబ్దుల్ రషీద్, ఇచ్చోడ, సిరికొండ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేరాజ్ అహ్మద్, జి.బాలాజీ, టీఆర్ఎస్ నాయకులు వెల్మ శేఖర్ రెడ్డి, శంకర్, మతీన్, మోహి, పాట్కూరి శ్రీనివాస్ రెడ్డి, శేఖ రంజాన్, తోకల చందు, బత్తుల అశోక్, గేడాం దత్తు, యాదవ సంఘం అధ్యక్షుడు రాజన్నలు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం

అందజేసిన ఎమ్మెల్యే

బజార్‌హత్నూర్: మండలంలోని దేగామ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న పోచమ్మ ఆలయం నిర్మాణానికి రూ.2లక్షల చెక్కును మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు తన నివాసంలో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రాథోడ్‌బాపురావ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజారాం, శ్రీనివాస్, అంగన్‌వీన్, భోజన్న, విజయ్, బాపురావు, తదితరులు పాల్గొన్నారు.

దళితులకు భూములివ్వాలని

ఎమ్మెల్యే వినతి

సిరికొండ: సిరికొండలో ఇళ్లు, వ్యవసాయ భూమి లేని దళితులు అనేక మంది ఉన్నారని వారికి దళిత బస్తీ పథకం కింద మూడెకరాలు వ్యవసాయ భూమి, డబుల్‌బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని కోరుతూ మంగళవారం ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుకు స్థానిక ఎమ్మార్పీస్ నేతలు వినతి పత్రం అందజేశారు. స్థానికంగా కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు, యాదవులకు గొర్రెలు పంపిణీ కార్యక్రమానికి సిరికొండకు వచ్చిన ఎమ్మెల్యేను కలిసి ఈ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు గైక్వాడ్ సురేష్, నాయకులు గురుమూర్తి, అనేష్, దాసరి శ్రీనివాస్, ఆవుల సంతోష్, దాసరి ప్రభాకర్, ఎంఆర్‌పీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విష జ్వరాలు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

● అడిషనల్ డీఎంహెచ్‌వో కొమురంబాలు

బజార్‌హత్నూర్: మండల కేంద్రానికి మధూర ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులు విష జ్వరాల బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అడిషనల్ డీఎం అండ్‌హెచ్‌వో డాక్టర్ కొమురంబాలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ల పంపిణీ ప్రక్రియను గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో అనేక గిరిజన ప్రాంతాలు నివసించే ప్రజలకు అంటు వ్యాధులు రాకుండా వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. సమయపాలన పాటించాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవన్నారు. ఆనంతరం ఆసుపత్రిలోని మందుల పంపిణీ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డా.హరీష్, డా.సౌమ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పును నిరసిస్తూ న్యాయవాదుల నిరసన

ఆదిలాబాద్‌టౌన్: రాష్ట్ర హైకోర్టు 2012 వరకు వచ్చిన కేసులను పరిష్కరించాలని, ప్రస్తుతం ఉన్న కేసులను పరిష్కరించకుండా నిలిపి వేయాలని ఇచ్చిన తీర్పును నిరసిస్తూ మంగళవారం జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఎదుట న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నాయకులు నగేష్, పలువురు మాట్లాడుతూ హైకోర్టు తీసుకున్న నిర్ణయం న్యాయవాదులకు అన్యాయం చేసే విధంగా ఉందన్నారు. 2012 వరకు ఉన్న కేసులు ఇప్పటి వరకు పరిష్కారం కాక పోవడానికి హైకోర్టే జాప్యం చేసిందన్నారు. ప్రస్తుతం ఈ కేసులను మాత్రమే పరిష్కరించాలని తీర్పు ఇవ్వడం సరైంది కాదన్నారు. 2012 వరకు వచ్చిన కేసులతో పాటు ఇప్పటి వరకు వచ్చిన కేసులను కూడా పరిష్కరించే విధంగా తీర్పును ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో న్యాయవాదులకు తీరని అన్యాయం జరుగుతుందని, ఎంతో మంది కక్షిదారులకు అన్యాయం జరుగుతుందన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోన్యాయవాదులు సుధీర్, బద్రీశ్వర్, ఎస్.సుధీర్, మేకల మధుకర్, గంగాధర్, అమరేందర్‌రెడ్డి, న్యాయవాదులున్నారు

ఆంధ్రజ్యోతి
6
ఉట్నూర్
ఆదిలాబాద్ । బుధవారం 30 ఆగస్టు 2017
ఉట్నూర్ । ఇంద్రవెల్లి । నార్నూర్ । గాదిగూడ

ఉట్నూర్ ఏడీఏ ఇన్‌చార్జిగా మంగీలాల్

ఉట్నూర్ రూరల్: ఉట్నూర్ వ్యవసాయ శాఖ ఇన్ చార్జి సహాయ సంచాలకుడిగా (ఏడీఏ) మంగీలాల్ నియమితులయ్యారు. ప్రస్తుత ఆయన ఆదిలాబాద్‌లోని భూసార సంరక్షణ కేంద్రం ఏడీఏగా పనిచేస్తున్నారు. మంగళవారం ఆయన ఉట్నూర్‌లో మండల పరిషత్ కార్యాలయంలో ఏడీఏ విభాగాన్ని ఏర్పాటు చేసుకోవడానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏవో రాథోడ్ గణేష్, ఏఈవో సుధాకర్‌లు తదితరులు పాల్గొన్నారు.

తెల్ల బంగారానికి తెగుళ్లు

- వందల ఎకరాల్లో పత్తి దెబ్బతినే ప్రమాదం
- పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారులు
- ఆందోళనలో రైతన్నలు



తెగులు సోకి వాడిపోయిన పత్తిపైరు

నార్నూర్: తెల్ల బంగారం పంట పండి అప్పుల ఊబి నుంచి బయట పడతమనుకుంటున్న రైతులు.. అదే పైరుకు తెగుళ్ల సోకి వాడిపోవడంతో కన్నీళ్ల పర్యంతం అవుతున్నారు. పత్తి సాగుకోసం అందినచోటల్లా అప్పులు చేసిన రైతులకు కష్టాలు ఎదురవుతున్నాయి. నార్నూర్ మండలంలోని తాడిహత్నూర్‌కు చెందిన అనేక మంది రైతులు సాగుచేసిన పత్తిపైర్లు వాడిపోతున్నాయి. తెగుళ్ల కారణంగానే ఇలా జరుగుతోందని వారు వాపోతున్నారు. గిరిజన రైతు జాదవ్ లింబాజీ 5 ఎకరాల్లో సాగుచేసిన పత్తి వాడి పోయింది. ఆకులు ముడుచుకుని వేర్లు ఎండి పోతున్నాయి. లింబాజీ ఐదెకరాల్లో పత్తి సాగుకోసం ఇప్పటికే దాదాపు లక్ష రూపాయలకు పైగా వెచ్చించాడు. పైరుకు ఏ తెగులు సోకిందో ఏ రోగమో తెలియదని, నివారణ చర్యలు చేపట్టినా ప్రయోజనం లేకపోయిందని రైతులు వాపోతున్నారు. ఈ విషయంలో వ్యవసాయ శాఖ అధికారులు గాని, శాస్త్రజ్ఞులు గాని పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.

ప్రభుత్వమే ఆదుకోవాలి

జాదవ్ లింబాజి, పత్తి రైతు



చేతికి వచ్చిందనుకున్న పత్తి పంట చేజారిపోతోంది. తెలియని తెగుళ్ల సోకి వాడిపోయింది. ఐదెకరాల్లో సాగు కోసం ఇప్పటికే లక్ష రూపాయలకు పైగా ఖర్చుచేశా. వ్యవసాయ అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వమే ఆదుకోవాలి.

నిరుద్యోగుల కోసమే జాబ్‌మేళా

- ఐకేపీ అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ రామకృష్ణ


మాట్లాడుతున్న ఏపీడీ రామకృష్ణ

ఉట్నూర్: ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువతీయువకులు తమకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందుకు వెళ్లాలని ఇందిరా క్రాంతి పథం అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక కుమ్రం భీం ప్రాంగణంలో యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళా కార్యక్రమంలో మాట్లాడారు. అనేక కంపెనీలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. వేతనం ఎంత అనే అంశంతో సంబంధం లేకుండా అందిన అవకాశాలను ఉపయోగించుకుని మెలకువలు పొటిస్తు ఉద్యోగంపై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. వేతనాల కోసం చూస్తుంటే ఉద్యోగాలు రాకుండా ఉండి పోతారన్నారు. అందిన అవకాశాలను వినియోగించుకోని నైపుణ్యాన్ని పెంచుకుంటే అవే కంపెనీలలో పదోన్నతి లభిస్తుందని అన్నారు. ఏటీడబ్ల్యుఏసీ చైర్మన్ కనక లక్ష్మేరావు మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన సెక్యూరిటీ, ఫ్లిప్‌కార్ట్, అపోలో ఫార్మసీ మరియు లేమన్ మీడియాలలో ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీల ప్రతినిధులు వచ్చినందున అభ్యర్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉద్యోగాలకు ఎంపిక కావాలని అన్నారు. ఉన్న చోట ఉద్యోగాలు రావని, వచ్చిన చోటికి వెళ్లి ఉద్యోగాలు చేయాల్సిన అవసరం యువతపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైటీసీ కోఆర్డినేటర్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఎంఆర్ టీకాల కార్యక్రమం



జ్ఞాన సరస్వతి విద్యాలయంలో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

ఉట్నూర్: ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో ఉట్నూర్ మండలంలో నిర్వహిస్తున్న మీజిల్స్ రూబెల్లా (ఎంఆర్) వ్యాక్సినేషన్ కార్యక్రమాలు ఊపందుకున్నాయి. స్థానిక శ్రీ సరస్వతి జ్ఞాన విద్యాలయంలో మంగళవారం వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ గొర్రెల నాగన్న మాట్లాడుతూ పిల్లలకు పొంగు, తట్టు లాంటి వ్యాధులు సోకకుండా చూసేందుకే ప్రభుత్వం ఈ టీకాల కార్యక్రమాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దంతన్‌పల్లి పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, సూపర్‌వైజర్‌లు నూర్‌సింగ్, గణేష్‌కుమారి, ఏఎన్‌ఎంలు శ్యామల, సంగీత, ఎల్లవ్వ, ప్రేమల, ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు. ఇలా ఉండగా మండలంలోని ఎంకా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంఆర్ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ గణేష్, ఏఎన్‌ఎంలు నిర్మల, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.


ఎంకా ప్రాథమిక పాఠశాలలో వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

ఆదివాసీల హక్కుల కోసం నేషనల్ జైస్

ప్రచారకర్త ఆడ హన్మంతరావు



మాట్లాడుతున్న నేషనల్ జైస్ ప్రచారకర్త హన్మంత్

ఉట్నూర్: ఆదివాసీల హక్కుల సాధన కోసం నేషనల్ ఆదివాసీ యువ శక్తి (జైస్) ఏర్పాటైనట్లు ఆ సంస్థ ప్రచారకర్త ఆడ హన్మంతరావు తెలిపారు. జైస్ ఆధ్వర్యంలో 2018లో కోటి మంది ఆదివాసులతో 'చలో పార్లమెంటు' నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం హన్మంతరావు స్థానిక ప్రెస్‌భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. ఆదివాసీ సంక్షేమానికి ఉద్దేశించిన ఆర్టికల్ 244(1) ఐదు, ఆరో షెడ్యూల్డ్‌లను పకడ్బందీగా అమలు పరచడంలో పాలకులను మేల్కొలపడానికి జైస్ కృషి చేస్తుంద న్నారు. ఆదివాసీలందరికి అటవీ హక్కు పత్రాలు ఇవ్వాలని, నకిలీ ఎస్టీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన వారిని తొలగించాలని, చల్లప్ప కమిషన్ సిఫార్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొట్నాక్ గణపత్, పెందూర్ కాశీరాం, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోట్నాక్ భీంరావు వర్ధంతి


జెండా ఆవిష్కరిస్తున్న కోట్నాక్ రమేష్ తదితరులు

ఉట్నూర్ రూరల్ : మాజీ మంత్రి కోట్నాక్ భీంరావు 15వ వర్ధంతి ఘనంగా జరిగింది. మంగళవారం స్థానిక ఐటీడీఏ సమీపంలో ఉన్న కేబీ చౌక్‌లో భీంరావు తనయుడు కోట్నాక్ రమేష్, లక్కారం సర్పంచ్ మర్సుకోల తిరుపతి ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మూడు దఫాలుగా మంత్రిగా భీంరావు గిరిజనులకు ఎనలేని సేవలు అందించారని, భీంరావు అడుగుజాడల్లో తాము కూడ పయనిస్తున్నామని అన్నారు. సర్పంచ్ తిరుపతి మాట్లాడుతూ భీంరావు సేవలు చిరస్మరణీయమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భీంరావు మూడు సార్లు మంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్రంలోని గిరిజనుల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిడాం శంభు, కైసర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గణపతి శోభాయాత్ర





ఉట్నూర్‌లో వైభవంగా సాగుతున్న గణపతి శోభాయాత్ర.. ఇంద్రవెల్లిలో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ శోభాయాత్రలు మంగళవారం కన్నుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాలన్నీ సందడిగా మారాయి. వినాయక చవితి రోజు ప్రతిష్ఠించిన గణేష్ విగ్రహాలను ఐదో రోజైన మంగళవారం అత్యంత వైభవంగా మేళతాళాలతో ఊరేగించారు. ఈ సందర్భంగా యువకులు నృత్యాలు చేశారు. మండల కేంద్రంలో ప్రధానగూడ గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గణపతిని నిమజ్జన యాత్ర వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలసి ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొని పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. గేందిగూడ, పొల్లగూడ తదితర గ్రామాల్లో నిమజ్జనాలు ఘనంగా నిర్వహించారు.

ఉట్నూర్: పట్టణంలోని శ్రీ సరస్వతి జ్ఞాన విద్యాలయంలో ఐదు రోజులుగా పూజలు అందుకున్న గణేష్ విగ్రహానికి మంగళవారం శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు రంగురంగుల దుస్తులను ధరించి చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం గణేష్ విగ్రహాన్ని గంగన్నపేట చెరువులో నిమజ్జనం నిర్వహించారు. కరెస్పాండెంట్ నాగన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇక సామాజిక కార్యక్రమాలు

- వైసీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు గంగాధర్

ఉట్నూర్ రూరల్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు చేపడుతామని ఆ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కాంపెల్లి గంగాధర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ ఉట్నూర్ మండల వైసీపీ అధ్యక్షుడిగా షేక్ ఇర్ఫాన్‌ను నియమించినట్లు గంగాధర్ తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించారని ఆయన గుర్తుచేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్ఫూర్తితో ఏర్పాటైన వైసీపీ ఆధ్వర్యంలో ఇకపై గ్రామాలలో ముమ్మరంగా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల నాయకులు మహ్మద్ వజీర్, జాకీర్, టీ. శ్రీధర్, జావిద్, లక్ష్మణ్, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది. వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.


మిథునరాశి: (మే21-జూన్21): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.


సింహరాశి: (జూలై24-ఆగస్టు23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. షాపింగ్, క్రయవిక్రయాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.


కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.


మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్తరాలకు నిధులు సమకూరతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.


మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జన సంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

క్రీడాకారులకు అన్ని వసతులు కల్పిస్తాం

● మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్




బాక్సింగ్‌లో తలపడుతున్న క్రీడాకారులు, గెలుపొందిన క్రీడాకారులు

మంచిర్యాల క్రైం: జిల్లాలోని క్రీడాకారులు మరింతగా రాణించేందుకు అన్ని వసతులు కల్పిస్తామని మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ పేర్కొన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ హాజరై క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు మంచి ప్రతిభను కనబరుస్తున్నారన్నారు. ప్రతిభ ఉన్నవారిని ప్రోత్సహిస్తామన్నారు. అనంతరం క్రీడాకారులతో కలిసి ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఆయనతో పాటు డీఈవో రవికాంత్‌రావు, డీవైఎస్‌ఓ శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా క్రీడా సంఘాల బాధ్యులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఫుట్‌బాల్, కబడ్డీ, బాక్సింగ్, బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ హాజరై బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు బెల్లం శ్రీనివాస్, రోజ వరకుమారి, గోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌కు వ్యతిరేకంగా చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలి

● టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమిరెడ్డి

మంచిర్యాల క్రైం: కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్)ను రద్దు చేయాలని, సెప్టెంబర్ 1 నుంచి జిల్లా కేంద్రంలో చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమిరెడ్డి కోరారు. మంగళవారం బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఎస్ రద్దు కోసం కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాలో ఉపాధ్యాయులందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు తీసుకువచ్చిన సీపీఎస్ విధానం దుర్మార్గమైందన్నారు. 1 నుంచి 30 వరకు ర్యాలీలు, ధర్నాలను, నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. మూడు దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని సర్వీస్ రూల్స్ సమస్యను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, సంయుక్త కార్యదర్శి లచ్చిరాం, కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రేంరావు, బన్న రవిందర్, వెన్నం లక్ష్మీనారాయణ, సత్తయ్య, బానయ్య, దేవదాస్, బాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'సైన్స్ పాఠాలను ప్రయోగ పద్ధతిలో బోధించాలి'

దండేపల్లి: విద్యార్థులకు సైన్స్ పాఠాలను ప్రయోగాల పద్ధతిలో బోధిస్తే సులువుగా అర్థం అవుతుందని దండేపల్లి కాంప్లెక్స్ హెచ్‌ఎం పాండురంగప్ప సూచించారు. దండేపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం సైన్స్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ చదువులో వెనుకబడి ఉన్నా విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి ప్రత్యేక తరగతుల ద్వారా చక్కటి విద్యా బోధన చేయాలన్నారు.

గిరిజనుల అభివృద్ధికి కోట్నాక భీంరావు కృషి

● ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి



ర్యాలీ నిర్వహిస్తున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి

ఆసిఫాబాద్: మాజీ మంత్రి దివంగత కోట్నాక భీంరావు గిరిజనుల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి కొనియాడారు. మంగళవారం కోట్నాక భీంరావు 15వ వర్ధంతి సందర్భంగా కోవలక్ష్మి దంపతులు ఎమ్మెల్యే ఇంటి నుంచి ఆదివాసీ సంప్రదాయ బద్ధంగా ర్యాలీ నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసిఫాబాద్ నియోజక వర్గం నుంచి మొట్టమొదటి గిరిజన ఎమ్మెల్యేగా గెలిచిన తన తండ్రి భీంరావు గిరిజనులు అభివృద్ధి చెందేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. వీడీవీపీ, రాయిసెంటర్‌లను ఏర్పాటు లాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ఆదివాసీలను సంఘటితం చేశారన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గంధం శ్రీనివాస్, ఎంపీపీలు తారాబాయి, లక్ష్మి, గణేష్, జడ్పీటీసీ కమల, టీఆర్‌ఎస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్, పట్టణ అధ్యక్షుడు అహ్మద్‌బీన్ అబ్దుల్లా, ఎంపీటీసీలు హరిప్రియ, రవీందర్, గోపాల్, నాయకులు సింగాడే అశోక్, రవి, సుధాకర్, అర్జు మస్టర్, రమేష్, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'తాగునీటి సమస్యను పరిష్కరించడంలో విఫలం'



మంచిర్యాల మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

మంచిర్యాల క్రైం: మంచిర్యాల పట్టణంలో తాగునీటి సమస్యను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని ప్రజా సంఘం నాయకులు, ఎన్‌టీఆర్ నగర్ కాలనీ వాసులు ఆరోపించారు. మంగళవారం తాగు నీటి సమస్యను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ తవ్వకాల్లో భాగంగా ముళ్ళకల్ల వద్ద పగిలిన పైపుల మరమ్మతులు చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. 25 రోజుల నుంచి ఎన్‌టీఆర్ నగర్, రాంనగర్‌లో తాగునీటి సమస్య తీవ్రంగా నెలకొందన్నారు. ఎన్‌టీఆర్ నగర్‌లో పూర్తిగా మున్సిపల్ నల్లా వాటర్‌పైనే ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు. బోర్లు వేసుకునే స్థోమత లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే అధికారులు సమస్యను పరిష్కరించి తాగు నీటిని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టీఆర్ నగర్ కాలనీ వాసులు అమిరిశెట్టి రాజు, ఐనాల సతీష్, పెద్దపెల్లి సూరయ్య, సంపత్, సాయి, బీసీ సంఘాల నాయకులు గుమ్ముల శ్రీనివాస్, ఇప్పకాయల శ్రీనివాస్, మెట్‌పల్లి రంజిత్‌రావు, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలి...

చెన్నూర్: లబ్ధిదారులు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని డీఆర్‌డీఓ వెంకటి కోరారు. మంగళవారం ఆయన మండలంలోని కాచన్‌పల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద నిర్మిస్తున్న వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు సకాలంలో మరుగుదొడ్లను నిర్మించుకోవాలని కోరారు. గ్రామంలో వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి స్వచ్ఛభారత్‌కు కృషి చేయాలని కోరారు. నిర్మాణదారులకు బిల్లులు వెంటనే చెల్లించాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో మల్లేశ్, ఈజీఎస్ ఏపీఓ గంగాభవాని, సర్పంచ్ నరిగె లింగయ్య, టీఏలు మహేశ్వర్ రెడ్డి, రవిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవ వనరుల అభివృద్ధితో బంగారు తెలంగాణ

● విద్యారంగానికి పెద్దపీట ● మౌలిక సదుపాయాలకు హితోధికంగా నిధులు ● డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



సమావేశానికి హాజరైన విద్యార్థులు, అధికారులు

(ఆంధ్రజ్యోతి, నిర్మల్)

మానవ వనరుల అభివృద్ధి చెందితేనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో రూ.5.40కోట్ల వ్యయంతో నిర్మించిన బాలుర, బాలికల జూనియర్ కళాశాల నూతన భవనాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ విద్యారంగానికి ప్రాధాన్యతనిచ్చి మౌలిక సౌకర్యాల కల్పనకు హితోధికంగా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్రంలో 525 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామన్నారు. మైనార్టీలకు ప్రత్యేకంగా 200 పాఠశాలలు ఏర్పాటు చేసి వారిని అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పర్చడం కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని పాల్‌టెక్నిక్ కళాశాలకు రూ.8,325కోట్లు, డిగ్రీ కళాశాలకు రూ.160కోట్లు, యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్‌కు రూ.420 కోట్లు మంజూరు చేశామని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 90శాతం బడులు బలహీన వర్గాలు, మైనార్టీలున్నందున వారి పిల్లలకు కార్పొరేట్ స్థాయిలో విద్యనందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉన్నత అర్హతల గల లెక్చరర్లను నియమించామని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలను వినియోగించుకొని విద్యారంగంలో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. జూనియర్ కళాశాలల్లో పనిచేసే కాంట్రాక్ట్ లెక్చరర్ల సర్వీసులను తప్పనిసరిగా రెగ్యులర్ చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కుయుక్తులు పన్ని వారి సర్వీసు రెగ్యులర్ కాకుండా ఒక ఉపాధ్యాయ సంఘంతో కోర్టులో కేసు వేయించిందన్నారు. రాబోయే రోజుల్లో వారికి న్యాయం చేస్తామన్నారు. కాంట్రాక్ట్ లెక్చరర్ల వేతనాలు 35వేలకు భారీగా పెంచి వారిని ఆదుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సాధించిన ప్రగతిలో విద్యుత్ ఒకటన్నారు. మూడేళ్లలో విద్యుత్ రంగంలో గణనీయంగా అభివృద్ధి సాధించి రైతులకు తొమ్మిది గంటల పాటు నిరాటకంగా వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో 24గంటల పాటు విద్యుత్‌ను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులు గత ప్రభుత్వ పాలనలో పడ్డ ఇబ్బందులు గుర్తించి వారికి రూ.15వేల కోట్ల రుణాలను మాఫీ చేశామని గుర్తుచేశారు. విత్తనాలు, ఎరువుల కోసం ఎదురు చూడకుండా సమృద్ధిగా రైతులకు ఎకరాకు 4వేల పెట్టుబడిని రెండుసార్లు అందిస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందన్నారు. వచ్చే జనవరి 1 నుంచి ఇంటింటికి శుద్ధజలం కానుకగా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలే అన్ని పోటీ పరీక్షల్లోను, విద్యారంగంలోను పురుషులకు తీసిపోకుండా ముందుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మహిళల చదువుకు ప్రాధాన్యతనిచ్చి అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. పట్టుదలతో మహిళలు విజయం సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ, నిర్మల్ జిల్లా కేంద్రంలో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ రూ.10కోట్ల అంచనాలతో డిప్యూటీ సీఎం కడియంకు నివేదిక అందించారు. నూతనంగా నిర్మించిన జూనియర్ కళాశాలలకు నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బాలుర కళాశాలకు రూ.24లక్షలతో ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. సోఫీనగర్‌లోని బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో అదనపు గదులు, డార్మెటరీలను నిర్మించాలని రూ.6.50 కోట్ల అంచనాతో వినతిపత్రం అందించారు. గురుకుల పాఠశాలలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న 120 సీట్ల నుంచి 240కి పెంచామని కోరారు. నిర్మల్ జిల్లాలో విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు కేటాయించాలని కోరారు. త్రిపుల్ ఐటీలో పని చేసే సిబ్బంది సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, కలెక్టర్ ఇలంబరిది, ఎస్పీ విష్ణు వారియర్, జేసీ శివలింగయ్య, ఆర్డీవో ప్రశునాంభ, ఏఎంసీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, కౌన్సిలర్ భూపతిరెడ్డితోపాటు ఇంటర్మీడియట్ జిల్లా అధికారులు నాగేందర్, ఖాలిక్, దస్రూ, గంగాధర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తానూర్‌లో జూనియర్ కళాశాల భవనం..

మంత్రి నిర్మల్ జిల్లాలోని తానూర్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాలకు స్థలం సమకూర్చితే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి ప్రకటించారు. స్థలాన్ని పరిశీలించాలని కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌ను ఆదేశించారు.

హరితహారాన్ని నీరుగారిస్తే ఊరుకునేది లేదు

● మంత్రి జోగు రామన్న



హరితహారం కార్యక్రమం పై సమీక్షిస్తున్న మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని నీరుగారిస్తే ఊరుకునేది లేదని, అధికారులు బాధ్యతగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహిస్తున్న తెలంగాణకు హరితహారం కార్యక్రమంపై కలెక్టర్ బుద్ధ ప్రకాష్, జేసీ కృష్ణారెడ్డి, డీఆర్‌వో బానోత్‌శంకర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలతో కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లాలో కొందరు అధికారులు వారి శాఖలకు ఇచ్చిన లక్ష్యాన్ని నెరవేర్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రతీ శాఖకు కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు అందించిన వాటిని నాటి, సంరక్షించడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. ఆదిలాబాద్ జిల్లాలో కోటి ఒక లక్షా 49 వేల 962 మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, సోమవారం నాటికి 67 లక్షల 26 వేల 739 మొక్కలు నాటి 66.27 శాతం ప్రగతి సాధించడం జరిగిందన్నారు. 15 రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయన్నారు. నీటి పారుదల శాఖ ద్వారా చెరువు గట్లు, చెరువు చుట్టూ మొక్కలు నాటాలని, కావాల్సిన మొక్కలు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. కేవలం లక్ష్యాలు పూర్తి చేయడం కాదని, మొక్కలు నాటి, వాటి సంరక్షణ, జియో ట్యాగింగ్, గ్రీన్ బ్రిగేడ్‌లను తయారు చేసి, హరిత వనాలుగా తీర్చిదిద్దాలని అన్నారు. గ్రామాల్లోని యువత, స్వచ్ఛంద సంస్థలు, గ్రామ హరిత రక్షణ కమిటీలతో సమీక్షలు నిర్వహించి, ప్రగతి సాధనకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ప్రతీ హబిటేషన్‌కు ఒక గ్రీన్ బ్రిగేడ్‌ను తయారు చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఉన్న 1591 గ్రీన్ బ్రిగేడ్‌లను పెంచాలని ప్రతిపాదించారు. అంగన్‌వాడీ సిబ్బంది ప్రతీ ఇంటికి వెళ్లి మొక్కల పెంపకంపై ప్రజలకు వివరించాలన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకుల పనితీరు పెంచాలని, కేవలం రోజువారీ విధులే కాకుండా సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కలెక్టర్ బుద్ధప్రకాశ్ మాట్లాడుతూ శాఖల మధ్య సమన్వయం పెంచుకోవాలని, పరస్పరం ప్రభుత్వ పథకాలపై చర్చించుకొని ప్రగతి సాధించే దిశగా ముందుకు వెళ్లాలని అన్నారు. సెప్టెంబర్ 10 నాటికి అన్ని శాఖల అధికారులు తెలంగాణకు హరితహారం కార్యక్రమం లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. ఈ సమావేశంలో జేసీ కృష్ణారెడ్డి, ఫారెస్టు కన్సర్వేటర్ సంజయ్‌కుమార్ గుప్తా, డీఎఫ్ఓ కొండల్‌రావు, డీఆర్ఓ బానత్ శంకర్, ఆర్‌డీఓలు సూర్యనారాయణ, విద్యాసాగర్, డీఆర్‌డీవో రాజేశ్వర్ రాథోడ్, జెడ్పీసీఈవో జితేందర్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మల్‌లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



నిర్మల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న క్రీడాకారులు, అధికారులు

నిర్మల్‌స్పోర్ట్స్ : నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి నగేష్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, క్రీడల వల్ల శారీరక దారుఢ్యం, మానసిక ఆరోగ్యం కలుగుతాయన్నారు. వ్యక్తిగత అభివృద్ధికి క్రీడలు దోహదం చేస్తాయని, దేశాభివృద్ధిలో క్రీడాకారుల పాత్ర ఎంతో ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ కలెక్టరేట్ నుంచి అధికారులు, క్రీడాకారులు, వ్యాయమ ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాను క్రీడా రంగంలో అత్యున్నత స్థాయికి చేర్చాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ సేవలను పలువురు కొనియాడారు. అనంతరం జాతీయ క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జనార్దన్, బీసీ వెల్ఫేర్ అధికారి విజయ్ కుమార్, వ్యాయమ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు సుభాష్, ప్రధాన కార్యదర్శి భుక్య రమేష్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నఫేఖాన్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు రాజేశ్వర్, శ్రీనివాస్, శ్యామూల్ తదితరులున్నారు.

మేడిపండులా ప్రభుత్వాల పాలన

● మహనీయుల స్ఫూర్తితో ఉద్యమాలు
● అన్నాబాహుసాఠే జయంతి వేడుకల్లో మందకృష్ణ మాదిగ



సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

ఉట్నూర్: దేశంలోని ప్రభుత్వాల పాలన మేడిపండును తలపిస్తోందని, ప్రజల హక్కుల కోసం సామాజిక ఉద్యమాలు నడిపించిన మహనీయుల స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక, జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన భారతీయ సాహిత్య సామ్రాట్ అన్నాబాహూ సాఠే 97వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలో ముందుగా ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి, అంగడి బజార్‌లోని బాబుజగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మాట్లాడారు. దళిత బహుజన పీడిత జనులను క్రాంతి పథంలో నడిపించిన మహోన్నత వ్యక్తి అన్నాబాహుసాఠే అని కొనియాడారు. ఎస్సీల విభజన కోసం లోకూర్ కమిషన్ నివేదిక ఇచ్చిన ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఓబీసీలు అడగకముందే ప్రభుత్వాలు అన్ని ఇస్తున్నాయని, దశాబ్దాలుగా వర్గీకరణ ఉద్యమాలు చేపడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. ఎస్సీలలోని ఒక వర్గానికి మాత్రమే ప్రయోజనాలు లభిస్తుండగా మాదిగలు, మాతంగిలు ఉన్నత చదువులు చదవలేక పోతున్నారని అన్నారు. ఒక వర్గంలోని దళితులు మాత్రమే ఐఏఎస్ లాంటి ఉన్నత చదువులు చదవగలుగుతున్నారని అన్నారు. దళితుల అభివృద్ధి కోసం అనుకున్నంతగా సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడం లేదని, వర్గీకరణ జరిగితేనే దళితులందరికీ న్యాయం జరుగుతుందని, దాని కోసం ప్రతి ఒక్కరూ పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి అన్నాబాహుసాఠే అసోసియేషన్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కాంబ్లే నాందేవ్ అధ్యక్షత వహించగా, వన్యప్రాణి విభాగం రాష్ట్ర డైరెక్టర్ ఎంసీ రాథోడ్ జనార్దన్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బాలాజీ కాంబ్లే, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు జాదవ్‌రమణనాయక్, ఎంపీటీసీ బెరిగెడి మనోహర్, నాయకులు దావుల రమేష్, అరికేల అశోక్, బానోత్‌రామారావు, లాజర్, నాతరి రాజు, దాసరి రాంప్రసాద్, తుకారాం జాదవ్, నర్సింగ్ మోరే, గజ్జల కాంతారావు, కోటంబే సిద్దార్థ్, కాక్కేడ్ గణేష్, వాగ్మారే నారాయణ, కాంబ్లే మనోహర్, కాంబ్లే సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనుల్లో అవినీతి అక్రమాలు

- కాంట్రాక్టర్‌కు గులాబీ అండ
- గడువు ముగిసినా పూర్తి కాని పొచ్చెర-ఘన్‌పూర్ రోడ్డు
- కానరాని నాణ్యత.. అడిగేందుకు జంకుతున్న అధికారులు



పొచ్చెర నుంచి ఘన్‌పూర్ వరకు నత్తనడకన కొనసాగుతున్న రోడ్డు పనులు

(ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్)

ఇంటర్ స్టేట్ కనెక్టివిటీ రోడ్డు విస్తరణ (ఐఎస్ఈ) పనుల్లో అవినీతి అక్రమాలు రాజ్యమేలుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో బోథ్ మండలం పొచ్చెర ఎక్స్‌రోడ్ నుంచి మహారాష్ట్ర సరిహద్దులోని ఘన్‌పూర్ వరకు జరుగుతున్న రహదారి విస్తరణ పనుల్లో నాణ్యత కానరావడం లేదు. గడువు ముగిసినా నత్తనడకగా సాగుతున్నాయి. నిత్యం మహారాష్ట్ర నుంచి జిల్లాకు రాకపోకలు అధికంగా ఉండటంతో విస్తరణ పనుల కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. అయినా ఆర్ అండ్ బి అధికారులకు పట్టించుకోవడం లేదు. కాంట్రాక్టర్ కంపెనీకి జిల్లాకు చెందిన పార్లమెంట్ స్థాయి అధికార పార్టీ నేత అండదండలు పుష్కలంగా ఉన్నాయి. దీంతో కాంట్రాక్టర్‌ను కనీసం అడిగేందుకు కూడా అధికారులు జంకుతున్నట్లు తెలుస్తోంది. ఒప్పందం ప్రకారం ఈ రోడ్డు విస్తరణ పనులుటీ ఏడాది జూన్ 2 నాటికే పూర్తి చేయాల్సి ఉంది. గడువు ముగిసిపోయినా 50 శాతం పనులు కూడా పూర్తి కాలేదు. నిబంధనల ప్రకారం గడువు లోగా పనులు పూర్తి చేయని సదరు కాంట్రాక్టు కంపెనీపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. ప్రభుత్వం రూ.36.47 కోట్ల నిధులను మంజూరు చేసింది. దాదాపుగా 16 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు మహారాష్ట్రకు చెందిన ఆర్‌జే బిల్డ్ కాన్ కంపెనీకి పనులు అప్ప గించింది.

ఏడాదిన్నర గడిచినా..

ఈ రోడ్డు విస్తరణ పనులు డిసెంబర్ 3, 2015న ప్రారంభమయ్యాయి. 2017 జూన్ 2 నాటికి పనులు పూర్తికావాల్సి ఉంది. ఇప్పటి వరకు 50 శాతం మేర పనులు మాత్రమే పూర్తయ్యాయి. వీలు చిక్కినప్పుడల్లా రాత్రీ పగలు ఆదరబాదరగా పనులు చేపట్టడంతో నాసిరకం అనవాళ్లు కళ్ల ముందే కనిపిస్తు న్నాయి. దీంతో మిగతా పనులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోడ్డుకు ఇరువైపుల పెద్ద పెద్ద బండ రాళ్లతో కూడిన మొరంను వేస్తూ పూడ్చి వేస్తున్నారు. రాత్రికి రాత్రే ఈ పనులను పూర్తి చేస్తూ పగలంతా కంకర వేస్తూ చదును చేస్తున్నట్లు తెలు స్తోంది. నాణ్యత లేని మొరం మట్టిని వేయడంతో రహదారి నాణ్యత నగు బాటుగా మారుతోంది. కల్వర్టులను నిర్మాణానికి తవ్విన నల్లమట్టినే వేస్తూ రోడ్డును చదును చేస్తున్నారు. అసలే వర్షాకాలం ఆపై నల్లరేగడి రోడ్డు కావడంతో చిన్న పాటి వర్షాలకే గుంతలు పడి అధ్వానంగా మారుతోంది. పది కాలాల పాటు భద్రంగా ఉండాల్సిన రహదారి పనులు మూడు నాళ్ల ముచ్చటగానే మారుతోందని ప్రజలు ఆం దోళన చెందుతున్నారు. రోడ్డు కిరువైపుల ఉన్న చెట్లు, విద్యుత్ స్తంభాలను కూడా తొలగించ కుండానే తారు వేయడంతో ప్రమాదాలకు కారణమవుతోంది. అటవీ శాఖ అనుమతులు రాలేదని చెబుతూ అధికారులు రోడ్డుపై చెట్లను నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. ఒక వేళ అనుమతి వచ్చిన తీసి వేసే సమయంలో రోడ్డు ధ్వంసమయ్యే ప్రమాదం ఉంది. అలాగే కొన్ని చోట్ల పాత రోడ్డును తొలగించకుండానే కొత్తగా తారు వేయడం ఏమిటన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. నాణ్యత పరీక్షల సమయంలో చూపిన మొరం మట్టిని కాకుండా నాసిరకం మొరంను వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. అయినా అధికారులు మాత్రం నిబంధనల ప్రకారమే మొరం తరలింపు జరుగుతోందని చెప్పడం గమనార్హం.

> బోథ్ మండలం పొచ్చెర ఎక్స్ రోడ్ నుంచి మహారాష్ట్ర సరిహద్దులోని ఘన్‌పూర్ వరకు 16 కిలో మీటర్ల రోడ్డు విస్తరణకు ప్రభుత్వం రూ. 36.47 కోట్లు మంజూరు చేసింది. 2015 డిసెంబర్‌లో ప్రారంభమైన పనులు 2017 జూన్ 2 నాటికి పూర్తి కావాల్సి ఉంది. 50 శాతం కూడా పూర్తికాలేదు.

అనుమతి లేకుండానే మొరం తవ్వకాలు..

రోడ్డు విస్తరణ పనులకు అవసరమైన మొరం మట్టిని తరలించేందుకు అనుమతులు తీసుకోకుండానే కాంట్రాక్టు కంపెనీ తవ్వకాలు జరుపు తోంది. నేరడిగొండ మండలం కుప్టి గ్రామ పంచాయతీ పరిధిలో దాదాపు 50 ఎకరాల భూమిలో యధేచ్ఛగా నిత్యం మొరం తవ్వకాలు జరుపుతున్నారు. మైనింగ్, రెవెన్యూ అధికారుల అనుమతులు లేకుండానే యధేచ్ఛగా మొరం తరలిస్తున్నా అధికారులు అటు వైపు చూడడంలేదు. కాంట్రాక్టు కంపెనీ సంబంధిత అధికారుల కళ్లకు కాసుల గంతలు కట్టినట్లు తెలుస్తోంది. ప్రభుత్వానికి ఎలాంటి రాయల్టీ చెల్లించకుండానే మొరం తవ్వకాలు చేపట్టడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూ యజమానులతో ఒప్పందం చేసుకొని ప్రభుత్వానికి చెల్లించాల్సిన సొమ్మును ఎగవేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నేరడిగొండ మండల రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే ఈ అక్రమ దందా కొనసాగుతున్నట్లు చెబుతున్నారు. మండల కేంద్రానికి కూతవేటు దూరంలోనే నెలల తరబడి ఈ తతంగం జరుగుతున్న రెవెన్యూ అధికారులు, భూగర్భ గనుల శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది.

నేతల అండ..

కాంట్రాక్టర్ కంపెనీతో జిల్లాకు చెందిన ఓ అధికార పార్టీ నేతకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పనులు నాసిరకంగా జరుగుతున్నా సంబంధిత అధికారులు కాంట్రాక్టర్‌ను అడిగేందుకు జంకుతున్నట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా నాసిరకం పనులను చేపడుతునా ఈ కారణంగానే వెనుకడుగు వేయాల్సి వస్తుందని అధికారులు బహిరంగంగానే చెప్పడం గమనార్హం. అధికారుల పర్యవేక్షణ కరువవడంతోనే పనులు సక్రమంగా నిర్వహించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రికి రాత్రే పనులు సాగుతున్న ఆర్‌అండ్‌బీ అధికారులు అటు వైపు చూసిన దాఖలాలు లేవంటున్నారు. ఉన్నతాధికారులు కార్యాలయాలకే పరిమితం కావడంతో పనులపై పర్యవేక్షణ కొరవడుతోంది. యధేచ్ఛగా కళ్లముందే నాసిరకం పనుల ఆనవాళ్లు బయట పడుతున్న ఆర్ అండ్ బి అధికారులు మాములుగానే తీసుకుంటున్నారు.

భూసమస్యల పరిష్కారంతోనే ప్రభుత్వానికి గుర్తింపు

- రైతు సమన్వయ సమితులను విజయవంతం చేయాలి: మంత్రి జోగు రామన్న



మాట్లాడుతున్న మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ టౌన్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు సమన్వయ సమితులను విజయవంతం చేయాలని మంత్రి జోగు రామన్న పిలుపునిచ్చారు. వచ్చే నెల 10 నుంచి నిర్వహించనున్న రైతు సమన్వయ సమితి కార్యక్రమంలో భాగంగా మంగళవారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్‌తో కలసి ఆయన నివాసంలో రైతులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలతో జరిగిన సమావేశంలో మాటాడారు. భూ సమస్యల పరిష్కారంతోనే ప్రభుత్వానికి గుర్తింపు వస్తుం దన్నారు. రైతుల కష్టాలను గుర్తించి పెట్టుబడి రాయితీగా ఎకరానికి రూ.4 వేల చొప్పున ప్రతీ సీజన్‌లో అందజేసేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. రైతులకు అత్యధికంగా సహాయ సహ కారాలు అందజేస్తామన్నారు. ఇందులో భాగంగానే వ్యవసాయం, రెవెన్యూ శాఖల అధికారులు ప్రతీ గ్రామంలో రైతు సమగ్ర సర్వే నిర్వహించి అరు ్హలైన రైతుల జాబితాను తయారు చేశారని మంత్రి వివరించారు. ఆ జాబితాలో లేని మిగిలిన రైతులను క్రమబద్ధీకరించేందుకు రైతు సమన్వయ సమితి పేరుతో సెప్టెంబర్ 15 నుంచి డిసెంబర్ 15 వరకు జాబితాలను సరి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని రామన్న వివరించారు. సాగుకు యోగ్యం కాని, వ్యవసాయేతర భూములను అంచనాలోకి తీసుకోకూడదని మంత్రి స్పష్టం చేశారు. వ్యవ సాయ శాఖ నోడల్ ఏజెన్సీగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. రెవెన్యూ గ్రామాల్లో 15 మందితో రైతు సమన్వయ సమితి సభ్యులను ఏర్పాటు చేస్తారని, మండల సమితీలో 24 మంది సభ్యులు, జిల్లా స్థాయి సమితిలో 84 మంది సభ్యులు ఉంటారని మంత్రి రామన్న తెలిపారు. రాష్ట్ర రైతు సమ న్వయ సమితిలో 42 కమిటీలను వేస్తారని మంత్రి వివరించారు. రాష్ట్రంలోని 10,800 మంది రెవెన్యూ అధికారులు గ్రామాలకు 3 సార్లు వెళ్లి కమిటీ ద్వారా రైతు సమస్యలు తెలుసుకుంటారని మంత్రి తెలిపారు. ఇప్పటి వరకూ రాష్ట్రంలో 3600 కమిటీలు వేశామన్నారు. ఈ కమిటీలు సమన్వయ సమితి సభ్యులతో కలసి నెల రోజుల పాటు గ్రామాల్లో పర్యటిస్తాయని, 90 శాతం రైతుల భూములను ప్రక్షాళనకు ఈ కార్యక్ర మం చేపట్టామన్నారు. ఈ సమావే శంలో ఇచ్చోడ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ ఆడే శీల, జడ్పీటీసీలు గిత్తేకేశవ్, కృష్ణ కుమార్ తదితరులతో పాటు టీఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నా.. బడికి తాళం

- చదువుకు నోచుకోని ఆదివాసీలు



మూతపడిన ధర్మగూడ పాఠశాల ఎదుట విద్యార్థులు

ఇంద్రవెల్లి: అధికారుల ఆలసత్వం, నాయకుల నిర్లక్ష్యం కారణంగా ఆదివాసీలు అక్షరాస్యతకు నోచుకోలేక పోతున్నారు. విద్యార్థులు లేరన్న సాకుతో దస్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ధర్మ గూడ గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాలను ఈ ఏడాది ప్రభుత్వం ఎత్తివేసింది. ఉపాధ్యాయున్ని పిట్టబొం గరం ప్రాథమిక పాఠశాలకు బదిలీ చేసింది. దీంతో ఆ గూడెంలోని బడీడు పిల్లలు, విద్యార్థులు మొత్తం 15 మంది చదువుకు దూరమయ్యారు. 1987లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ పది కుటుంబాలున్న గిరిజన గూడేల్లో ఏకోపాధ్యాయ పాఠశాల ఏర్పాటులో భాగంగా ఇది ఏర్పడింది. మూడు కిలో మీటర్ల దూరంలోని పిట్టబొంగరం పాఠశాలకు వెళ్లాలంటే బురద, రాళ్లతో నిండిన రహదారినే వెళ్లాలి. ఎద్దులే నడవని ఈ దారిలో విద్యార్థులు ఎలా వెళ్లగలరో పాలకులకే ఎరుక. జిల్లాలో మొత్తం 26 గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలను ప్రభుత్వం ఎత్తివేసింది.

గిట్టి ఫ్యాక్టరీని మూసివేయాలి

- కలెక్టరేట్ ఎదుట జామి గ్రామస్థుల ఆందోళన



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న జామి గ్రామస్థులు

ఆదిలాబాద్ టౌన్: జైనథ్ మండలంలోని జామి గ్రామంలో గల గిట్టి ఫ్యాక్టరీని వెంటనే మూసివేయాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామస్థులు మంగళవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ జామిలో ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా గిట్టి ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి బ్లాస్టింగ్‌లు చేస్తున్నారన్నారని విమర్శించారు. దీంతో ఆదివాసీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ ఫ్యాక్టరీ ఏర్పాటుతో గిరిజనులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొంత మంది నాయకులు ఫ్యాక్టరీని ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో కాంట్రాక్టర్ దౌర్జన్యంగా మొరం వేస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాడని మండిపడ్డారు. గిట్టి ఫ్యాక్టరీని వెంటనే తొలగించాలని, లేకపోతే ఆందోళన కార్యక్ర మాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గ్రామస్థులు రామకృష్ణ, కనకవామన్, విజయ్, కృష్ణ, జంగు, రాము, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

లక్కారం మత్తడి ప్రాజెక్టు నుంచి నీటి విడుదల



మత్తడి ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేస్తున్న దృశ్యం

ఉట్నూర్: గణపతి విగ్రహాల నిమజ్జనం సందర్భంగా మండలంలోని చెరువులకు నీరు అందించడానికి మంగళవారం లక్కారం గ్రామ పంచాయతీ పరిధిలోని మత్తడి ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేశారు. ఈ నీరు ముందుగా బాయమ్మకుంటలో చేరి అక్కడి నుంచి నేరేడి చెరువు, గంగన్నపేట చెరువు, సరస్వతి చెరువు, ఎల్లమ్మ చెరువు, గోపాయి చెరువులలోకి వెళ్తుందని లక్కారం సర్పంచ్ మార్సుకోల తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నర్సయ్య, ఉట్నూర్ ఉపసర్పంచ్ రాజేశ్వర్, తుడుం దెబ్బ నాయకులు సిడాం శంభు, నాయకులు రాథోడ్ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దుతామని ఘనంగా ప్రకటిస్తున్న ప్రభుత్వ పెద్దల మాటలు, ఆచరణలో కనిపించడం లేదు. ఇందుకు కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని చింతలమానెపల్లి ప్రభుత్వ పాఠశాలే ఉదాహరణ. ప్రస్తుతం ఈ భవనం శిథిలావస్థకు చేరుకోగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు క్షణక్షణం భయం గుప్పిట్లో కాలం వెల్లదీయాల్సి వస్తున్నది.

◆ చింతలమానెపల్లి

క్షణక్షణం.. భయం భయం..


శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల

- శిథిలావస్థలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం
- ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి
- బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

● శిథిలావస్థకు పాఠశాల

చింతలమానెపల్లి ప్రభుత్వ ఉన్నతపాఠశాల శిథిలావస్థకు చేరింది. ఇక్కడ 6 నుంచి పదోతరగతి వరకు సుమారు 250 మంది విద్యార్థులు చదువుతున్నా, ఆమేరకు వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. కేవలం అయిదు గదులు మాత్రమే అందుబాటులో ఉండగా, అందులో రెండింటి పరిస్థితి నేడో, రేపో అన్నట్లుగా ఉన్నది. మరోగదిని స్టాఫ్‌రూం, పాఠశాల రికార్డుల కోసం కేటాయించారు. దీంతో మిగిలిన రెండు గదుల్లోనే విద్యార్థులు చదువుతున్నారు. పదోతరగతి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వారికి ప్రత్యేకంగా గది కేటాయించడంతో కొన్ని తరగతులకు చెట్ల కింద బోధించాల్సిన దుస్థితి ఉంది. వర్షం వస్తే చదువులకు తీవ్ర ఆటంకం కలుగుతున్నది. మధ్యాహ్న భోజనానికి ఒక రేకుల షెడ్డు ఏర్పాటు చేయగా, అది గాలికి కొట్టుకపోయింది.

● ప్రాథమిక పాఠశాలే దిక్కు..

పదోతరగతి విద్యార్థులకు డిజిటల్ పాఠాలు చెప్పాల్సి రావడంతో పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను ఉపయోగించుకుంటున్నారు. ఇప్పుడు అందులోనూ అంగన్‌వాడీ కేంద్రం నడుస్తుండడంతో వారికి సైతం గదుల కొరత ఏర్పడింది. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్ దేవాజీ పలుమార్లు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా ఫలితం లేదని వాపోతున్నారు.

● అధ్వాన స్థితిలో మరుగుదొడ్లు..

భవన పరిస్థితి ఇలా ఉంటే పాఠశాలలోని మరుగుదొడ్లు, మూత్రశాలలు కూడా పనికిరాకుండా పోయాయి. విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసిన అనంతరం బయట బోరు దగ్గరికి వచ్చి ప్లేట్లు, చేతులు కడుక్కుంటున్నారు. నీటి వసతి కూడా సరిగ్గా లేకపోవడంతో నానాపాట్లు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చినప్పుడల్లా సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తున్నా పట్టించుకోకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.


కురుస్తున్న పై కప్పు


పెచ్చులూడు తున్న పైకప్పు

భయంభయంగా చదువుకుంటున్నాం

- గోలెం కావేరి, 6వ తరగతి విద్యార్థిని



పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండడంతో ఎప్పుడు కూలుతుందోనని భయమేస్తోంది. గదులు సరిపోకపోవడంతో సార్లు చెట్ల కిందనే పాఠాలు చెబుతున్నారు. ఎదురుగా రోడ్డు ఉండడంతో వచ్చి పోయే వాహనాల శబ్దాలకు పాఠాలు అర్థం కావడం లేదు.

అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలి..

- ఎల్కరి మాధవి, పదోతరగతి విద్యార్థిని



అధికారులు వెంటనే స్పందించి ఇక్కడి సమస్యలను పరిష్కరించాలి. ఇరుకు గదులతో తీవ్ర ఇబ్బందుల పాలువుతున్నాం. వర్షం వచ్చినప్పుడల్లా పాఠాలు సరిగ్గా వినలేక పోతున్నాం. మండల కేంద్రంలోని పాఠశాల ఇలాంటి పరిస్థితి ఉండడం ఘోరం. మమ్ములను పాఠశాలకు పంపించాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు. తప్పని సరి పరిస్థితుల్లో వచ్చి చదువుకుంటున్నాం.

సమస్యలు పరిష్కారిస్తాం ..

- సోమయ్య, ఇన్‌చార్జి ఎంఈఓ



పాఠశాలలో గదుల కొరత ఉంది. ఉన్న భవనం శిథిలావస్థలో ఉండంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం మా దృష్టికి వచ్చింది. విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం.

జూదంలా పత్తిసాగు

బోథ్: పత్తిసాగు జూదంలా తయారైంది. ఓవైపు చీడపీడలు, మరోవైపు అడవి పందులు అన్నదాతలను అతలాకుతలం చేస్తున్నాయి. పూతకు ముందే పురుగుల ఉధృతితో ఈ ఏడాది దిగుబడులపై గుబులు మొదలైంది. పెట్టుబడులు తిరిగిరావడం సంగతేమోగానీ అప్పుల ఊబిలో కూరుకు పోకుంటే చాలనే పరిస్థితి నెలకొన్నది.

- ఓ వైపు చీడపీడలు.. మరో వైపు అడవిపందులు
- అతలాకుతలమవుతున్న అన్నదాతలు

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పరిధిలోని తొమ్మిది మండలాల్లో 70 వేల హెక్టార్లలో రైతులు పత్తి సాగుచేస్తున్నారు. కోట్లాది రూపాయల పెట్టుబడులు నేలపై పోసి, కలవర పడుతున్నారు. కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు చీడపీడలు అధికమయ్యాయి. వేలాది ఎకరాలపై పారావిల్ట్ రోగం ప్రభావం చూపుతున్నది. మొక్కలు పూర్తిగా చచ్చిపోతున్నాయి. ఇతరత్రా చీడపీలకూ లెక్కలేదు. దీంతో తాహతుకు మించి నిత్యం పురుగుల మందులు పిచికారీ చేస్తున్నారు. ప్రస్తుతం పత్తి పంట పూత కాత దశలో ఉండడంతో అడవిపందుల వాడి ఉధృతమైంది. గతంలో కేవలం అటవీ సమీప ప్రాంతాల్లోనే వీటి సంచారం ఉండేది. ప్రస్తుతం ఇవి మైదాన ప్రాంతానికీ విస్తరించాయి. రాత్రి, పగలు తేడాలేకుండా ఎకరాల కొద్దీ పంటలను నాశనం చేస్తున్నాయి. వీటిని చంపితే అటవీ శాఖ అధికారులు కేసులు నమోదు చేస్తుండడంతో రైతులకు ఏమి చేయాలో పాలుపోవడం లేదు. దీంతో ఈ ఏడాది పెట్టుబడులు తిరిగిరావడం అనుమానంగానే కనిపిస్తున్నది.

అడవి జంతువులతో తీరని నష్టం

- లక్ష్మీకాంత్ పటేల్, రైతు, చింతలబోరి



జిల్లాలో అడవి పందుల సంతతి వేగంగా వృద్ధి చెందుతున్నది. ఒకప్పుడు అటవీ ప్రాంత గ్రామాల్లోనే ఈ సమస్య ఉండేది. ఇప్పుడవి మైదాన ప్రాంతాల్లోకి చేరి, వేలాది ఎకరాల్లో పంటలను నాశనం చేస్తున్నాయి. వాటిని ఎలా అడ్డుకోవాలో అర్థం కావడంలేదు. అటవీ శాఖ అధికారులు అడవి జంతువుల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి.


ఎండిపోతున్న పత్తి మొక్కలు


పారావిల్ట్ బారినపడ్డ పత్తి పంట

ఆకుపచ్చని హాస్టల్..

దండేపల్లి: దండేపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహం పచ్చదనంతో కళకళలాడుతున్నది. ఈ హాస్టల్ పరిశుభ్రతకూ కేరాఫ్ అడ్రస్‌లా మారింది. హరితహారంలో భాగంగా ఏడాది కింద విద్యార్థులు, ఉపాధ్యాయులు మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షిస్తుండడం వల్లే ఆహ్లాదం పంచుతున్నది.

- కళకళలాడుతున్న ఎస్సీ వసతి గృహం

● ఎటు చూసినా పచ్చదనమే..

ఎస్సీ వసతి గృహంలోని వరండా, ఆవరణలో ఎటు చూసినా పచ్చని మొక్కలు దర్శనమిస్తున్నాయి. గదుల మధ్యలో ఖాళీ ప్రదేశం ఉండగా, జెండా గద్దె చుట్టూ ఉద్యానవంలా తీర్చిదిద్దారు. వరండా చుట్టూ మూడు వైపులా మొక్కలు నాటారు. ఫలితంగా ఎటు నుంచి చూసినా కనువిందుచేస్తున్నాయి. హాస్టల్‌లో గతంలో చదువుకున్న విద్యార్థులు ఈ మొక్కలను నాటగా, ప్రస్తుత విద్యార్థులు నీరు పోసి సంరక్షిస్తున్నారు.


వసతిగృహం ఎదుట వరుస క్రమంలో నాటిన మొక్కలు




దండేపల్లిలోని ఎస్సీ వసతిగృహంలో పచ్చని చెట్లు

మొక్కల పెంపకంతో మానసిక ప్రశాంతత..

- రవీందర్‌గౌడ్, ఎస్సీ హస్టల్ వార్డెన్, దండేపల్లి



మొక్కల పెంపకంతో మానసిక ప్రశాంతత చేకూరుతుంది. అందుకే ఆవరణలో మొక్కలు నాటించాం. వసతి గృహ విద్యార్థులు రోజూ ఉదయం, సాయంత్రం మొక్కలకు నీరు పోసి కాపాడుతున్నారు. ఈ ఘనత వారికే దక్కుతుంది.

వంతులవారీగా నీళ్లు..

-మియ్యాఖాన్,ఎస్సీ హాస్టల్ వాచ్‌మెన్, దండేపల్లి



వసతి గృహంలో గతంలో మొక్కలు నాటినం. ప్రస్తుతం హరితహారం కింద మరికొన్ని మొక్కలను పెంచుతున్నాం. వసతి గృహ విద్యార్థులు వీటిని దత్తత తీసుకున్నారు. ప్రతిరోజూ వంతులవారీగా నీళ్ల పోసికాపాడుతున్నారు.

తాతయ్య కోసం.. ఓ యాప్



ఓ పదహారేళ్ల అమ్మాయి.. తన తాతయ్య కంటి సమస్యను చూడలేక .. దాని గురించి తెలుసుకోవడం మొదలుపెట్టింది. ఆ సమస్యను పరిష్కరించే పనిలో భాగంగా పరిశోధన మొదలుపెట్టింది. ఎంతోమంది పేదవాళ్లు, వృద్ధులు 'డయాబెటిక్ రెటినోపతి'తో బాధపడుతున్నారని తెలుసుకుని బాధపడింది.ఆ వ్యాధిని నిర్ధారించేందుకు 'ఐ అగ్నోసిస్' (eyeagnosis) అనే ఓ యాప్‌ను కనిపెట్టింది. మీట్ అవర్ తెలుగమ్మాయి కావ్య కొప్పరపు.

క్లిక్ అండ్ ఫైండ్



కావ్య కొప్పరపు తన ఇంటర్ మొదటి సంవత్సరం(2016) పూర్తి చేసుకుని, వేసవి సెలవుల్లో తాతయ్య ఇంటికి వచ్చింది. వాళ్ల తాతయ్యకు 2013లో 'డయాబెటిక్ రెటినోపతి' ఉన్నట్లు తెలిసింది. 'ఈ వ్యాధి కారణంగా రెటినాలోని రక్తనాళాలు దెబ్బతింటాయి. అంతేకాదు ఆ వ్యాధి ముదిరితే పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. తన తాతయ్యకు వచ్చిన జబ్బు గురించి కావ్య తెలుసుకోవడం మొదలుపెట్టింది. ప్రపంచవ్యాప్తంగా 415 మిలియన్ ప్రజలు డయాబెటిస్‌తో బాధపడుతున్నారని, అందులో 25 శాతం మందికి 'రెటినోపతి' వచ్చే అవకాశం ఉందని తెలుసుకుంది. ఎక్కువమంది పేదలు, వృద్ధులే ఈ వ్యాధి బారినపడుతున్నారు. రెటినోపతి వచ్చిందో, రాలేదో తెలుసుకోవడానికి ఎంతో ఖర్చవుతుంది. ఆర్థిక సమస్యల కారణంగా చాలామంది ఈ వ్యాధి నిర్ధారించుకోలేక అంధులుగా మారుతున్నారనే విషయం కావ్యకు బోధపడింది. అందుకే 'ఐ అగ్నోసిస్' అనే యాప్‌ను రూపొందించింది. రెండు గంటల్లో నిర్ధారించే 'రెటినోపతి' వ్యాధిని ఈ యాప్ ఆధారంగా కేవలం కొన్ని నిమిషాల్లోనే చెప్పొచ్చు. త్రీడీ లెన్స్ కలిగిన 'ఐ అగ్నోసిస్' యాప్ కంటిని ఫొటో తీయడం ద్వారా 'రెటినోపతి' ఉందో, లేదో ఈజీగా తెలుసుకోవచ్చు. ఈ యాప్ తయారు చేయడంలో కావ్య తమ్ముడు నియంత్, క్లాస్‌మేట్ జాంగ్ సహకారం అందించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో గత నెలలో జరిగిన 'ఓ రియాలిటీ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కాన్ఫరెన్స్'లో ఈ ప్రాజెక్టు గురించి కావ్య వివరించింది.

పదహారేళ్ల కావ్య చక్కగా చదువుకుంటోంది. ప్రశాంతత కోసం పాటలు వింటుంది, తన ఆనందం కోసం పియానో ప్లే చేస్తుంది. ఇతరులకు సాయం చేయాలనే తపనతో ఓ స్వచ్ఛంద సంస్థను నడిపిస్తోంది. బాలికలు, స్త్రీలకు కంప్యూటర్ స్కిల్స్ పెంపొందించాలనే ఉద్దేశంతో 'గర్ల్స్ కంప్యూటింగ్ లీగ్' పేరుతో ఓ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించింది. పేదపిల్లలకు 'కోడింగ్ వర్క్‌షాప్స్' కూడా నిర్వహిస్తోంది.



'నేను ఎంతో మంది కంటి డాక్టర్లు, నిపుణులతో పాటు పాథాలజిస్ట్స్, బయోకెమిస్ట్స్, ఎపిడెమియోలజిస్ట్స్, న్యూరో సైంటిస్ట్‌లను సంప్రదించాను. వారి సలహాలు, సూచనలు తీసుకున్నాను. గూగుల్‌లో కూడా ఎంతో శోధించాను. చివరగా అనుకున్నది సాధించాను. నాకెంతో సంతోషంగా ఉంది.'

- కావ్య

'కావ్య అద్భుతం చేసింది. తాను రూపొందించిన ఈ యాప్ ఎంతోమందికి ఉపయోగపడుతుంది. ఇప్పుడున్న నిర్ధారణ చికిత్సలన్నింటి కన్నా దీంతో వ్యయం చాలా తక్కువ అవుతుంది. ప్రాసెస్ కూడా చాలా తేలిక. ఎంతోమంది నిపుణులు చేయలేని పని ఈమె చేసి చూపించింది. కావ్యకు నా అభినందనలు.'

- హెజ్ మాన్సిక్ (అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌లో విజువల్ డిసీజ్ ఎక్స్‌పర్ట్)

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off, it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

నవ్వుల్ నవ్వుల్

డిశ్చార్జ్ అయి వెళ్లిపోతున్న పేషెంట్‌తో

డాక్టర్: ఇప్పుడు తేలిగ్గానే అనిపిస్తోందా?

రోగి: (పర్సు తడుముకుంటూ): హా... చాలా తేలిగ్గా అనిపిస్తోంది.

సూక్తి


పని చేసేటప్పుడు.. ఆలోచన పని మీదే ఉండాలి. ఫలితం మీద కాదు.

రంగులు వేయండి



ఔనా!


నెమళ్లలో మగవాటిని 'పీకాక్', ఆడవాటిని 'పీహెన్', పిల్లను 'పీచిక్', గుంపును 'పార్టీ' అంటారు.




చెప్పగలరా?

జారులో ఉన్నా కానీ
పోరులో లేను
తీపిలో ఉన్నా కానీ
తాపిలో లేను
ప్రాయంలో ఉన్నా కానీ
ప్రాణంలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



మీకు తెలుసా?



అరటిపండ్లు సూర్యుని దిశగా పెరగటం వల్ల వంకరగా ఉంటాయట!

పదాలు గుర్తించండి

shoe
duck
doll
globe
block
green

x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▶ ....
2. LDOR ▶ ....
3. ALPM ▶ ....
4. TLAL ▶ ....

జంతర్ మంతర్

1. రాయంజకీ ▶ ....
2. అన్నతంత్యు ▶ ....
3. నీఅతివి ▶ ....
4. నంవమార్త ▶ ....

జవాబులు

చెప్పగలరా? : జాతీయం

జంతర్‌మంతర్ : 1. రాజకీయం 2. అత్యున్నతం 3. అవినీతి 4. వర్తమానం

జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW/ BOWL 2. LORD 3. LAMP/PALM 4. TALL

‘భిన్న పరీక్ష’ నుంచి కచ్చితంగా ప్రశ్నలు

భిన్న పరీక్ష

ప్రస్తుత పోటీ పరీక్షల్లో భిన్న పరీక్ష విభాగానికి సంబంధించిన ప్రశ్నలు రెండు లేదా మూడు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఎస్ఐ తదితర పరీక్షల్లో ఈ విభాగం నుంచి 8 లేదా 10 ప్రశ్నలు కచ్చితంగా వస్తున్నాయి. కాబట్టి రీజనింగ్‌లో ఈ టాపిక్ చాలా ముఖ్యమైంది. ఈ టాపిక్‌కు సంబంధించిన ప్రశ్నల్లో నాలుగు లేదా ఐదు పదాలు/ పదాల జతలు / సంఖ్యలు/ వర్ణమాల అక్షరాల సమూహాలను ఇస్తారు. ప్రశ్న & సమాధానాలుగా ఇచ్చే ఎ, బి, సి, డిల్లో ఒకటి మినహా మిగిలినవన్నీ ఒకే లక్షణంతో ఉంటాయి. ఆ విధంగా భిన్నంగా ఉండే పదం/ పదాల జత/ సంఖ్య/ వర్ణమాల అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి. అంటే ఇచ్చిన ఎ, బి, సి, డిల్లో భిన్నంగా ఉన్న దానిని తొలగించాలి.

ఈ విభాగంలో మూడు మోడల్స్ ఉన్నాయి. అవి..

1. పదాలతో భిన్న పరీక్ష
2. భిన్నమైన సంఖ్యను కనుక్కోవడం
3. భిన్నమైన వర్ణమాల అక్షరాల సమూహాన్ని గుర్తించడం

మోడల్ - 1
పదాలతో భిన్న పరీక్ష

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. అవి..

టైప్ 1: నాలుగు పదాలు ఇచ్చి భిన్నమైన దానిని సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 2: నాలుగు పదాల జతలను ఇచ్చి భిన్నమైన జతను సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 1

1. ఎ) భరతనాట్యం బి) కూచిపూడి
సి) భాంగ్రా డి) యక్షగానం
సమాధానం: **సి**
వివరణ: భాంగ్రా మినహా మిగిలినవన్నీ శాస్త్రీయ నృత్యాలు. భాంగ్రా జానపద నృత్యం.

2. ఎ) అక్టోబరు బి) నవంబరు
సి) డిసెంబరు డి) జనవరి
సమాధానం: **బి**
వివరణ: నవంబరు మినహా మిగిలిన నెలలకు నెలకు రోజులు 31. కానీ, నవంబరు నెలలో 30 రోజులు మాత్రమే ఉంటాయి.

3. ఎ) ముఖ్యమంత్రి బి) లోక్‌సభ సభ్యుడు
సి) రాజ్యసభ సభ్యుడు డి) ప్రధానమంత్రి
సమాధానం: **ఎ**
వివరణ: ముఖ్యమంత్రి మినహా మిగిలిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వారు.

4. ఎ) కోహిమా బి) ఇంఫాల్ సి) అగర్తల డి) పట్నా
సమాధానం: **డి**
వివరణ: పట్నా మినహా మిగిలినవన్నీ వివిధ ఈశాన్య రాష్ట్రాల రాజధానులు

5. ఎ) పెల్లాగ్రా బి) బెరిబెరి సి) ఎనీమియా డి) గాయిటర్
సమాధానం: **డి**
వివరణ: గాయిటర్ మినహా మిగిలనవన్నీ విటమిన్ లోపంతో వస్తాయి. కానీ, గాయిటర్ వ్యాధి మాత్రం అయోడిన్ లోపంతో వస్తుంది.

6. ఎ) బ్యాడ్మింటన్ బి) చెస్ సి) క్యారమ్స్ డి) బిలియర్డ్స్
సమాధానం: **ఎ**
వివరణ: బ్యాడ్మింటన్ తప్ప మిగిలినవి ఇండోర్ గేమ్స్

7. ఎ) మే బి) జూన్ సి) జూలై డి) ఆగస్టు
సమాధానం: **బి**
వివరణ: జూన్ మినహా మిగిలిన అన్ని నెలలకు నెలకు 31 రోజులు ఉంటాయి.

8. ఎ) నైల్ బి) ఓల్గా సి) నయాగరా డి) అమెజాన్
సమాధానం: **సి**
వివరణ: నయాగరా మినహా మిగిలినవన్నీ నదుల పేర్లు. నయాగరా అనేది జలపాతం.

9. ఎ) గుండె బి) నేత్రం సి) చెవి డి) కాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె తప్ప మిగిలినవి జతగా ఉంటాయి.

10. ఎ) నియాసిన్ బి) ట్రిప్సిన్
సి) థయామిన్ డి) రైబోఫ్లోవిన్
సమాధానం: **ఎ**



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

వివరణ: ట్రిప్సిన్ మినహా మిగిలినవన్నీ విటమిన్ పేర్లు. ట్రిప్సిన్ అనేది ఎంజైమ్.

11. ఎ) బంతి బి) చేమంతి సి) తామర డి) గులాబి
సమాధానం: **సి**
వివరణ: తామర మినహా మిగిలిన పువ్వులన్నీ భూమి మీద పెరుగుతాయి. తామర నీటిలో పెరుగుతుంది.

12. ఎ) పోలెండ్ బి) గ్రీస్ సి) స్పెయిన్ డి) కొరియా
సమాధానం: **డి**
వివరణ: కొరియా మినహా మిగిలిన దేశాలు యూరప్ ఖండంలోనివి. కానీ, కొరియా ఆసియా ఖండానికి సంబంధించిన దేశం.

13. ఎ) చెన్నై బి) హైదరాబాద్ సి) బెంగళూరు డి) లక్నో
సమాధానం: **డి**
వివరణ: లక్నో మినహా మిగిలినవన్నీ వివిధ దక్షిణ భారత రాష్ట్రాల రాజధానులు. లక్నో మాత్రం ఉత్తర భారతంలోని రాష్ట్రానికి సంబంధించిన రాజధాని.

14. ఎ) కివి బి) గద్ద సి) పెంగ్విన్ డి) ఆస్ట్రిచ్
సమాధానం: **బి**
వివరణ: గద్ద మినహా మిగిలిన పక్షులు ఎగరలేనివి. గద్ద ఎగిరే పక్షి.

15. ఎ) గోధుమ బి) ఆవాలు సి) వేరుశనగ డి) వరి
సమాధానం: **డి**
వివరణ: వరి మినహా మిగిలినవన్నీ రబీ పంటలు. వరి ఖరీఫ్ పంట

16. ఎ) బైకాల్ బి) ఢాల్ సి) చిలక డి) థార్
సమాధానం: **డి**
వివరణ: థార్ మినహా మిగిలినవన్నీ వివిధ సరస్సుల పేర్లు. థార్ అనేది ఎడారి.

17. ఎ) కోణార్క్ బి) మధురై సి) ఎల్లోరా డి) దిల్వారా
సమాధానం: **సి**
వివరణ: ఎల్లోరా మినహా మిగిలివన్నీ ప్రసిద్ధ దేవాలయాలు ఉన్న ప్రదేశాలు. ఎల్లోరా ప్రసిద్ధ గుహలు ఉన్న ప్రదేశం

18. ఎ) రుగ్వేదం బి) ఆయుర్వేదం
సి) సామవేదం డి) యజుర్వేదం
సమాధానం: **బి**
వివరణ: ఆయుర్వేదం మినహా మిగిలినవి వేదాలు. అయుర్వేదం అనేది వైద్య శాస్త్రం.

19. ఎ) గ్రానైట్ బి) లిగ్నైట్ సి) ఆంత్రసైట్ డి) బిటూమినస్
సమాధానం: **ఎ**
వివరణ: గ్రానైట్ మినహా మిగిలినవి బొగ్గు రూపాంతరాలు. గ్రానైట్ అనేది విలువైన రాయి.

20. ఎ) సంతాల్స్ బి) ఖోండ్స్ సి) అబోర్స్ డి) డోగ్రి
సమాధానం: **డి**
వివరణ: డోగ్రి మినహా మిగిలినవన్నీ వివిధ గిరిజన జాతులు. డోగ్రి అనేది ఒక భాష.

21. ఎ) కాలువ బి) వంతెన సి) ప్రవాహం డి) సెలయేరు
సమాధానం: **బి**
వివరణ: వంతెన మినహా మిగిలినవి నీటితో ఉంటాయి.

22. ఎ) నేపాల్ బి) టోక్యో సి) కాబూల్ డి) బీజింగ్
సమాధానం: **ఎ**
వివరణ: నేపాల్ మినహా మిగిలినవి వివిధ దేశాల రాజధానులు. నేపాల్ అనేది ఒక దేశం.

23. ఎ) మహావీరుడు బి) గౌతమబుద్ధుడు
సి) మహాత్మాగాంధీ డి) గురునానక్
సమాధానం: **సి**
వివరణ: మహాత్మాగాంధీ మినహా మిగిలిన వారు ప్రసిద్ధ మతాల స్థాపకులు.

24. ఎ) రాజీవ్‌గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) చరణ్ సింగ్ డి) బాబూ రాజేంద్రప్రసాద్
సమాధానం: **డి**
వివరణ: బాబూ రాజేంద్రప్రసాద్ మినహా మిగిలినవారు ప్రధానమంత్రులు. బాబూ రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు.

25. ఎ) పాదరసం బి) ఆక్సిజన్
సి) మెగ్నీషియం డి) సోడియం
సమాధానం: **ఎ**
వివరణ: నాలుగూ మూలకాలే. కానీ, పాదరసం ద్రవరూప మూలకం.

26. ఎ) కలం బి) నల్లబల్ల సి) కాగితం డి) పలక
సమాధానం: **ఎ**
వివరణ: కలం మినహా మిగిలిన వాటిపై వివిధ వస్తువులతో రాయవచ్చు. కలం మాత్రం రాయడానికి ఉపయోగించేది.

27. ఎ) గారో బి) ఖాశీ సి) కాంగ్రా డి) జెంతియా
సమాధానం: **సి**
వివరణ: కాంగ్రా మినహా మిగిలినవి కొండలు. కాని, కాంగ్రా లోయ.

28. ఎ) జూన్ బి) సెప్టెంబరు సి) నవంబరు డి) ఆగస్టు
సమాధానం: **డి**
వివరణ: ఆగస్టు మినహా మిగిలిన నెలలకు నెలకు 30 రోజులు ఉంటాయి. ఆగస్టు నెలకు మాత్రం 31 రోజులు ఉంటాయి.

29. ఎ) మార్చి బి) జూలై సి) ఆగస్టు డి) మే
సమాధానం: **సి**
వివరణ: అన్ని నెలలకు 31 రోజులు ఉన్నాయి. మార్చి 3వ నెల, జూలై 7వ నెల, మే 5వ నెల అంటే మార్చి, మే, జూలై బేసి నెలలు. ఆగస్టు అనేది 8వ నెల అంటే సరి సంఖ్యకు సంబంధించిన నెల.

30. ఎ) నారింజ బి) పసుపు సి) ఆకుపచ్చ డి) గులాబి
సమాధానం: **డి**
వివరణ: గులాబీ మినహా మిగిలినవి ఇంద్రధనస్సు రంగుల్లో ఉంటాయి.

31. ఎ) న్యూటన్ బి) మార్కోని సి) బీతావన్ డి) ఫారడే
సమాధానం: **సి**
వివరణ: బీతావన్ మినహా మిగిలిన వ్యక్తులు శాస్త్రవేత్తలు.

32. ఎ) క్యారట్ బి) అల్లం
సి) బీట్‌రూట్ డి) ఆనపకాయ
సమాధానం: **డి**
వివరణ: ఆనపకాయ మినహా మిగిలిన కూరగాయలు భూమి నుంచి వస్తాయి.

33. ఎ) గుండె బి) చెవి సి) ముక్కు డి) నేత్రాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె మినహా మిగిలినవి జ్ఞానేంద్రియాలు.

34. ఎ) బిందుసారుడు బి) బింబిసారుడు
సి) అశోకుడు డి) సంప్రాప్తి
సమాధానం: **బి**
వివరణ: బింబిసారుడు మినహా మిగిలిన వ్యక్తులు మౌర్య వంశానికి చెందిన వారు. బింబిసారుడు హర్యంక వంశానికి వ్యక్తి.

35. ఎ) దాద్రానగర్ హవేలి
బి) అండమాన్ నికోబార్ దీవులు సి) పాండిచ్చేరి
డి) జార్ఖండ్
సమాధానం: **డి**
వివరణ: జార్ఖండ్ మినహా మిగిలినవి కేంద్ర పాలిత ప్రాంతాలు. జార్ఖండ్ అనేది రాష్ట్రం పేరు.

36. ఎ) బుల్లి బి) కార్నర్ సి) బంకర్ డి) డ్రిబుల్
సమాధానం: **సి**
వివరణ: బంకర్ మినహా మిగిలిన పదాలు హాకీ క్రీడకు సంబంధించినవి.

37. ఎ) బీర్బల్ బి) ఫైజ్ అహ్మద్
సి) అబుల్ ఫజిల్ డి) తాన్‌సేన్
సమాధానం: **బి**
వివరణ: ఫైజ్ అహ్మద్ మినహా మిగిలిన వ్యక్తులు అక్బరు ఆస్థానానికి చెందిన వారు.

38. ఎ) ఆసియా బి) అర్జెంటీనా సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా
సమాధానం: **బి**
వివరణ: అర్జెంటీనా మినహా మిగిలినవి ఖండాల పేర్లు

39. ఎ) మెరీనా బి) జెర్సొప్పా సి) విక్టోరియా డి) ఏంజెల్
సమాధానం: **ఎ**
వివరణ: మెరీనా మినహా మిగిలినవి జలపాతాలు. మెరీనా అనేది ఒక బీచ్.

JOBS ఉద్యోగాలు

సిడాక్

నొయిడాలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 67

ప్రాజెక్ట్ మేనేజర్ **ఖాళీలు:** 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీతో పదకొండేళ్లు/ పీజీతో ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 50 ఏళ్లు మించరాదు

ప్రాజెక్ట్ ఇంజనీర్ **ఖాళీలు:** 65
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం మూడు నుంచి ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 37 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్న తరవా త హార్డు కాపీని నిర్దేశిత చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 18
చిరునామా: Section in Charge(HR - II), Ce ntre for Development of Advanced Comp uting(CDAC), Academic Block, B - 30, Institutional Area, Sector - 62, Noida - 201307
వెబ్‌సైట్: http://cdac.in/

ఎస్ఎస్‌సి ఎస్ఆర్

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ (ఎస్ఎస్‌సి ఎస్ఆర్) - కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 66

టెక్నికల్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 3
అర్హత: డిప్లొమా (హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 30 ఏళ్లు మించరాదు.

వర్క్‌షాప్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 1
అర్హత: బిఇ/ బిటెక్ (మెకానికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజ నీరింగ్)/ డిప్లొమా(హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్ టైల్ టెక్నాలజీ/ హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్ టెక్నాలజీ) ఉత్తీర్ణతతోపాటు అనుభవం కూడా ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 34
అర్హత: 10వ తరగతి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

లేడీ మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 15
అర్హత: 10వ తరగతితోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

కన్జర్వేషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 2
అర్హత: 10వ తరగతితోపాటు డిప్లొమా(సివిల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 9
అర్హత: 10వ తరగతితోపాటు ఐటిఐ సర్టిఫికెట్ (సివిల్ ఇంజనీరింగ్) ఉండాలి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

ఎవల్యూషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (స్టాటిస్టిక్స్/ మేథమెటిక్స్/ ఎకనామిక్స్/ సోషియాలజీ/ సోషల్ వర్క్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 24
దరఖాస్తు హార్డు కాపీ పంపేందుకు చివరి తేదీ: అక్టోబరు 4
వెబ్‌సైట్: www.sscsr.gov.in

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

భారత రాష్ట్రపతి

1. భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్
2. భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్ డి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
3. భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ
4. భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి
5. భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ
6. కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ
7. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ
8. రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్ట్రోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ
9. రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా
10. రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ
11. భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్
12. రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ
13. రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు
14. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి
15. రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
16. షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి
17. పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు
18. రాష్ట్రపతి పదవీకాలం?
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు
19. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్



20. రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ
21. లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు
22. రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ
23. 1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు
24. రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ
25. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత
26. రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
27. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం
28. మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా
29. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ
30. ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్ 5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4
31. ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను నామినేట్ చేస్తాడు?
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ
32. 80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ట సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది
33. ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) భైరాన్‌సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు
34. భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ
35. తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్
36. భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ
37. భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్
38. భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ
39. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి
40. భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్
41. సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి
42. ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్
43. రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్
44. ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17
45. రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్
46. ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా
47. జాకీర్ హుస్సేన్ మరణానంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా
48. రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు
49. ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర
50. భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు

1) సి	8) బి	15) ఎ	24) ఎ	33) సి	42) బి
2) ఎ	9) సి	16) బి	25) సి	34) ఎ	43) సి
3) ఎ	10) బి	17) సి	26) బి	35) డి	44) బి
4) డి	11) ఎ	18) బి	27) ఎ	36) సి	45) డి
5) ఎ	12) సి	19) సి	28) డి	37) బి	46) ఎ
6) సి	13) సి	20) డి	29) డి	38) ఎ	47) బి
7) బి	14) డి	21) ఎ	30) ఎ	39) సి	48) సి
		22) సి	31) సి	40) డి	49) ఎ
		23) ఎ	32) బి	41) సి	50) సి

అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.
పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డీ డ్యూయెల్ డిగ్రీ
టెస్ట్ పేపర్స్ - కోడ్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఎ)/ ఫిజిక్స్(పిహెచ్)
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11
ఫలితాల విడుదల: 2018 మార్చి 20
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10
వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్‌ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్‌ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16
వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును

భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL మల్టీప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
తాళ్లూరి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక మల్టీప్లెక్స్ ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

సత్యం ఎ/సి - అమీర్‌పేట్
వైజయంతి ఎ/సి - నాచారం
మంజు ఎ/సి - సికింద్రాబాద్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
విమల్ ఎ/సి - బాలానగర్
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
అంబ ఎ/సి - మెహిదీపట్నం
విజేత 70 ఎ/సి - బోరబండ
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం
సాయిరంగ ఎ/సి - మియాపూర్
ముక్తా ఎ2 రామకృష్ణ 35 - అబిడ్స్
BR హైటెక్ - మాదాపూర్
శ్రీదేవి ఎ/సి - ఆర్.సి పురం
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ

SVC మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్
శివశక్తి 70 ఎ/సి - కాప్రా
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్
కుమార్ ఎ/సి - కాచిగూడ
సెలెక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం
గెలాక్సి ఎ/సి - టోలిచౌకి
SVC సంగీత్ ఎ/సి - ఆర్.సి.పురం
గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ
నాగేంద్ర ఇంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర
ముకుంద్ 70 ఎ/సి - మేడ్చల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం

కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
శివరంజని ఎ/సి - ఇస్నాపూర్
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్
సాయిపూజ ఎ/సి - సూరారం
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం
లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్
రంగ భుజంగ కాంప్లెక్స్ - జీడిమెట్ల
కృష్ణ సినిమా ఎ/సి - నాగారం

మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS LLP.,



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

- మూసాపేట్ 2.40,9.00
ASIAN - కూకట్‌పల్లి 1.40,10.25
ASIAN అత్తాపూర్ 1.15,10.20
ASIAN RADHIKA రాధికా - కాప్రా 1.40PM
ASIAN - ఉప్పల్ 10.50,4.40,7.25
PRASADS మల్టీప్లెక్స్ - 2.40,7.15
PVR మాదాపూర్ - 10.40PM
PVR పంజాగుట్ట - 4.00PM
PVR కూకట్‌పల్లి - 10.00,7.30PM
INOX బంజారాహిల్స్ - 7.05PM
INOX కాచిగూడ - 2.05PM
అమీర్‌పేట్ - 1.40PM
Cinépolis కూకట్‌పల్లి - 7.40PM
Cinépolis మల్కాజ్‌గిరి - 4.30PM
Cinépolis అత్తాపూర్ - 4.30PM
TIVOLI - 1.20,7.00,10.15
Cine Planet కొంపల్లి 1.10,7.25PM
దిల్‌సుఖ్‌నగర్ ఎ/సి - 5.00PM
ఇసిఐఎల్ రోడ్స్ 2.15,9.15
MULTIPLEX ఎల్.బినగర్ - 4.15PM
ASIAN హన్మకొండ 7.40, 10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 4.35PM
- వరంగల్ 12.10,3.35,6.45PM
ప్రతిమ - కరీంనగర్ 10.40PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



INDRA CINEMAS రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్

పద్మావతి సినీప్లెక్స్ ఎ/సి - కాచిగూడ

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్

షమా సినిమా - జహనుమా
ప్రియా 70 ఎ/సి - మల్లేపల్లి
శ్రీసాయిరాజా - ముషీరాబాద్
యాదగిరి - సంతోష్‌నగర్
సెన్సేషన్ ఇన్‌సోమియా - ఖైరతాబాద్
మెట్రో ఎ/సి - బహదూర్‌పుర
యాకుత్ మహల్ డీలక్స్ - యాకుత్‌పుర
మరియు మీ అభిమాన థియేటర్లలో

INDRA FILMS RELEASE

సూపర్ హిట్ బొమ్మ... 2వ వారం



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS ఎ/సి - 1.15,4.15,10.45
PVR ఎ/సి - 1.35,7.20,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 1.45,4.30,10.20
PVR 10.30,2.20,4.30,7.35,10.45
INOX ఎ/సి - 2.00,4.35,10.15
INOX ఎ/సి - కాచిగూడ 1.55,8.10
AMEERPET అమీర్‌పేట్ - 1.40,7.40
SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 7.40
Cinépolis కూకట్‌పల్లి 11.30,5.00,10.20
Cinépolis ఎ/సి - 10.35,4.50,11.00
Cinépolis ఎ/సి - 1.30,10.20
Cine Planet కొంపల్లి 10.50,7.00,10.20
దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15
ASIAN ఉప్పల్ 1.20,4.40,10.20
ASIAN - కూకట్‌పల్లి 4.50,7.50
ASIAN - అత్తాపూర్ 1.30,10.20
ASIAN RADHIKA రాధిక - కాప్రా 4.45,10.30
MULTIPLEX ఎల్.బి.నగర్ - 11.00,4.30
ASIAN శ్రీదేవి - హన్మకొండ
GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినీమాస్ ఎ/సి - వరంగల్

మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.00,9.00

శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15

గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15 షెహన్ షా - హెచ్‌ఎంటి చింతల్ 9.30

టివోలి మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15

సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM

గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్- వరంగల్	సీతారామా - మణుగూరు	కేజేఆర్ ఎ/సి భువనగిరి
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం	విమల్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - కరీంనగర్	అలంకార్ - సూర్యాపేట	మురళీ డీలక్స్ - జమ్మికుంట
శ్రీనివాస - మహబూబ్‌నగర్	వెంకటేశ్వర - నల్గొండ	దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్	రంగా 70 ఎ/సి - వనపర్తి	మహేశ్వరి - నారాయణ్‌పేట్
కృష్ణప్రియ ఎ/సి - కోదాడ	భవాని 70 ఎ/సి - పరిగి	కళాంజలి ఎ/సి - ఇల్లందు

SUPER HIT... నేడే చూడండి



సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45
PVR మాదాపూర్ 10.30,1.20,7.10,10.50
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35
PVR ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50
PVR 10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM
INOX బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20
INOX కాచిగూడ - 12.35,5.10,10.00PM
AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40
SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55
Cinépolis 11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM
Cinépolis 11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM
Cinépolis 11.10, 8.00 తమిళ్: 4.50,10.30
TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM
దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
ASIAN ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
ASIAN - కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
ASIAN RADHIKA రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
ASIAN షెహన్ షా - చింతల్ 11.30,2.45
ASIAN - హన్మకొండ 10.30,4.40,7.05
GEETHA ASIAN - నిజామాబాద్ 10.40, 4.40PM
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినీమాస్ - వరంగల్ 12.45,3.30,9.30

MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,7.30
మహాలక్ష్మీ - కొత్తపేట 11.15,2.15
సప్న - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న - కాటేదాన్ 11.15,6.00
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శారదా - కాప్రా 11.00,2.00
మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	సాయికృష్ణ ఎ/సి - పరిగి	అశోకా - నిజామాబాద్	అపర్ణ 70 ఎ/సి - మాన్వి
కిన్నెరసాని - ఖమ్మం	వెంకటేశ్వర - తిరుమలగిరి	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	శ్రీలక్ష్మీ 70 ఎ/సి - డోర్నకల్
సాయికృష్ణ ఎ/సి - కోదాడ	రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల	రాజశ్రీ ఎ/సి - రాయకల్	సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శాంతి ఎ/సి - కామారెడ్డి	వెంకటేశ్వర - తొర్రూర్	పద్మనాభ - రాయచూర్	లక్ష్మీ - మహబూబాబాద్
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల	సినీమ్యాక్స్ - జహీరాబాద్	శివే 70 ఎ/సి - గంగావతి	కృష్ణ టాకీస్ - సత్తుపల్లి
శాంతి ఎ/సి - మర్రిపెడ	శ్రీనివాస ఎ/సి - తాండూర్	కూడలిసంఘమేశ్వర - సింధనూర్	

విజయవంతమైన 6వ వారం

భానుమతి భానుమతి భానుమతీ...
నిన్ను చూసి పోయినాదే ఉన్నమతి



అంజలి - సికింద్రాబాద్

PVR - కూకట్‌పల్లి | అమీర్‌పేట్ | Cinépolis - కూకట్‌పల్లి | Cine Planet - కొంపల్లి

అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్
విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం
ASIAN శ్రీదేవి మల్టీప్లెక్స్ - హన్మకొండ
GEETHA ASIAN గీతా మల్టీప్లెక్స్ - నిజామాబాద్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మర్రిపెడ
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్య

● పాఠశాల, కళాశాల భవనాల నిర్మాణానికి రూ.325 కోట్లు ● తెలంగాణలో కోటి ఎకరాలకు సాగునీరు ● రైతులకు గిట్టుబాటు ధర కోసమే సమన్వయ కమిటీలు
● డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ● జన్నారం, కాసిపేట మండల కేంద్రాల్లో పర్యటన

జన్నారం/కాసిపేట : ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్యను అందిస్తామని డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి చెప్పారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలో దేవాదాయ, గృహనిర్మాణశాఖ మంత్రితో కలిసి పర్యటించారు. జన్నారం, కాసిపేట మండలకేంద్రాల్లో రూ.2.25 కోట్లతో నిర్మించిన జూనియర్ కళాశాలలను ఆయన ప్రారంభించి, ఆయాచోట్ల మాట్లాడారు. జన్నారం మండల కేంద్రంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కేజీ టూ పీజీ ఉచిత విద్య దిశగా ప్రభుత్వం ఒక్కో మెట్టు ఎక్కుతున్నదన్నారు. ఈ క్రమంలోనే గురుకులాలు ప్రారంభించామని గుర్తుచేశారు. రాష్ట్రంలో పాఠశాల, కళాశాల భవనాల నిర్మాణానికి రూ.325 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్య గాడిన పడిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేసీఆర్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్న శ్రీహరి, దేశంలో షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మిలాంటి పథకాల ద్వారా ఆడబిడ్డల పెళ్లికి రూ.75 వేలు ఇస్తున్న రాష్ట్రం ఎక్కడా లేదన్నారు. అనంతరం దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలందరికీ రెండు పడకల గదుల ఇండ్లను నిర్మించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పురాణం సతీష్, ఎమ్మెల్యే రేఖానాయక్, ఎంపీపీ రాజేశ్వరి సత్యం, పొన్కల్ సర్పంచ్ అనసూయ మల్లేష్, టీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు రాజారాంరెడ్డి, జాడి గంగాధర్, కోఆప్షన్ సభ్యులు పశువుల్ల, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముత్యం సతీష్, తహసీల్దార్ మనోహర్‌రావు, ఎంపీడీఓ శివకృష్ణ, మండల టీఆర్ఎస్ నాయకులు జనార్దన్, భరత్‌కుమార్, ముత్యం రాజన్న, వినయ్, మున్వర్, సత్యం, రాజ్‌నాయక్, ఫజల్‌ఖాన్ యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.


కాసిపేటలో కళాశాలను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, మంత్రి ఐకే రెడ్డి, ఎంపీ వివేక్, విప్ ఓదెలు, ఎమ్మెల్యే చిన్నయ్య, ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్


దండేపల్లిలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం

● కోటి ఎకరాలకు సాగునీరు..

కాసిపేటలో కళాశాల భవనం ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సుకు హాజరై మాట్లాడారు. తెలంగాణలో కోటి ఎకరాలకు సాగునీరందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకుపోతున్నదని తెలిపారు. ఈమేరకు భారీ ప్రాజెక్టులు నిర్మించతలపెట్టగా, కొన్ని రాజకీయ శక్తులు అడ్డుకుంటున్నాయని విమర్శించారు. ఇప్పటికే రైతులకు రుణవిముక్తి కల్పించామనీ, వచ్చే ఏడాది నుంచి ఎకరానికి రూ.8వేల చొప్పున పెట్టుబడి అందజేయబోతున్నామని చెప్పారు. మార్కెట్లలో రైతులు దగా పడకుండా ఉండేందుకు గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. అనంతరం బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాల్క సుమన్ రూ. కోటి నిధులు ప్రకటించగా, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి తాండూర్‌కు జూనియర్ కళాశాల మంజూరు చేశారు. కస్తూర్బా పాఠశాల ఆవరణలో సీసీ రోడ్డు కోసం నిధులు కేటాయించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖమంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ఎంపీ బాల్క సుమన్, విప్ నల్లాల ఓదెలు, ఎమ్మెల్సీ పురాణం సతీష్, జడ్పీటీసీ రౌతు సత్తయ్య, మండల వైస్‌ప్రెసిడెంట్ బలరాం, సింగిల్‌విండో చైర్మన్ వంశికృష్ణరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రవీణ్, బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింగం, బెల్లంపల్లి ఎంపీపీ సుబాష్‌రావు, స్థానిక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

● మంత్రికి నిరసనల సెగ..

కళాశాల భవనం ప్రారంభానికి వచ్చిన ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరికి నిరసనల సెగ తగిలింది. డీఎస్సీ ప్రకటనలో తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని నిరసిస్తూ నిరుద్యోగులు ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రభుత్వం వెంటనే డీఎస్సీ నిర్వహించి, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం నెన్నెల మండలం కోణంపేటకు చెందిన గిరిజన మహిళలను స్థానిక ఎస్సై చందు చితకబాదాడనీ, ఆయనపై చర్యలు తీసుకోవాలని బాధితులు నినదించారు. వెంటనే వేతనాలు విడుదల చేయాలంటూ విద్యాశాఖ మంత్రికి ఐకేపీ సిబ్బంది, ఆశ్రమ పాఠశాల సీఆర్‌టీలు వినతి పత్రాలు అందజేశారు.

ఆకట్టుకున్న జానపద జాతర


జానపద పాటలపై నృత్యాలు చేస్తున్న కళాకారులు

ఆసిఫాబాద్ రూరల్: ఆసిఫాబాద్ పట్టణంలోని జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన జానపద జాతర కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చంపాలాల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు ప్రత్యేక గుర్తింపునిస్తోందన్నారు. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక కళ దాగి ఉంటుందని దానిని బయటకు తీయాలన్నారు. అంతకు ముందు కలెక్టర్‌కు ఒగ్గుడోలు కళాకారులు నృత్యాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు. జానపద జాతర కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ఆయా మండలాల నుంచి వచ్చిన కళాకారులు జానపద పాటలపై నృత్యాలు చేశారు. జిల్లా కలెక్టర్ ఒగ్గుడోలు కళాకారులతో కలిసి కాసేపు డోలు వాయించడం సభికులను ఎంతో ఉత్తేజ పరిచింది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అశోక్‌కుమార్, సీపీవో కృష్ణయ్య, డీటీవో నీలకంఠం, ఎఫ్‌డీవో సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.


ఒగ్గుడోలు కళాకారులతో కలిసి డోలు వాయిస్తున్న జిల్లా కలెక్టర్ చంపాలాల్

'ఏఐటీయూసీ హయాంలోనే ప్రైవేటీకరణకు పునాది'


శ్రీరాంపూర్‌లో మాట్లాడుతున్న హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షుడు రమేశ్

శ్రీరాంపూర్: సింగరేణి సంస్థలో ఏఐటీయూసీ హయాంలోనే ప్రైవేటీకరణకు పునాది పడిందని హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేష్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీరాంపూర్‌లోని ఓసీపీ గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణిలో ఏఐటీయూసీ మూడు దఫాలుగా గెలిచి ఉన్న హక్కులను కూడా పోగొట్టిందన్నారు. వర్క్‌షాపులు, అంబులెన్స్‌లు ప్రైవేట్ పరం చేసి డిస్పెన్సరీలను ఎత్తివేసేందుకు కారకులయ్యారని ఆరోపించారు. ట్రేడ్స్‌మెన్లకు హెల్పర్లు లేకుండా చేసిన ఘనత ఏఐటీయూసీకే దక్కిందని ఎద్దేవా చేశారు. గనుల్లో ప్రైవేట్ కార్మికులు దిగి సపోర్టు పనులు చేయడం, ప్రైవేట్ సర్ఫేస్ మైనర్ యంత్రాలు తేవడం, గోల్డెన్‌హ్యాండ్ షేక్‌తో కార్మికులను తగ్గించడం, వారసత్వ ఉద్యోగాలు పోగొట్టడం లాంటివి ఏఐటీయూసీ హయాంలోనే జరిగాయన్నారు. టీబీజీకేఎస్ తెలంగాణవాదంతో గెలిచి పదవుల కొట్లాట, పైసల పంచాయితీలతోనే కాలం గడిచిపోయిందన్నారు. ముఖ్యమంత్రి షరతులు లేని ఉద్యోగాలు ఇవ్వాలని చెప్పినా టీబీజీకేఎస్ నాయకులు రాజ్యాంగ విరుద్ధ సర్క్యులర్ తెచ్చి ఉద్యోగాలు రాకుండా చేశారని విమర్శించారు. మెడికల్ అన్‌ఫిట్ల కోసం కార్మికుల వద్ద లక్షలాది రూపాయలు వసూలు చేశారని, వారసత్వ ఉద్యోగాలు వస్తే తీసుకున్న డబ్బులు ఎక్కడ తిరిగి ఇవ్వాల్సి వస్తుందోనని వారి కార్యకర్తతోనే కోర్టులో కేసు వేయించారని ఆరోపించారు.

కార్మికుల పక్షాన నిలబడి పోరాడే సంఘం హెచ్‌ఎంఎస్ ఒక్కటేనన్నారు. ఈ కార్యక్రమంలో ముస్కె మల్లేష్, సుధాకర్, రాజేంద్రప్రసాద్, గండి సతీష్, సత్తయ్య, ఎన్‌వీరావు, హనీఫ్, సత్యనారాయణ, మీస కొమురయ్య, ఎర్ర లచ్చన్న, అశోక్‌కుమార్, చాంద్‌పాషా, బాబురావులు పాల్గొన్నారు.

అవకాశవాద కార్మిక సంఘాలకు బుద్ధి చెప్పాలి

● సీఐటీయూ అధ్యక్షుడు రాజారెడ్డి


జీడీకే 11వ గని గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న రాజారెడ్డి

గోదావరిఖని: సింగరేణిలో అవకాశవాద కార్మిక సంఘాలకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షుడు టీ.రాజారెడ్డి కార్మికులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆర్‌జీ-1జీడీకే 11వ గనిపై గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కార్మికుల హక్కుల రక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఆరో వేతన ఒప్పందంలో మూడు ఇంక్రిమెంట్లు సాధించామన్నారు. కొన్ని కార్మిక సంఘాలు వేతన ఒప్పందం విషయంలో కార్మికులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ఈ ఎన్నికల్లో సీఐటీయూకు ఓటు వేసి గెలిపించాలని రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు మెండె శ్రీనివాస్, మల్లయ్య, రామన్న, ఆనందం, రాజేష్, కొమురయ్య, మొగిలి, చంద్రయ్య పాల్గొన్నారు.